16.5.56

Reg No Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dt.

సంపుటి 9 : సంచిక 131
పేజీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : బుధవారం
16-5-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

100533 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

సింగపూర్ ముఖ్యమంత్రి రాజీనామా?

లండన్, మే 15: సింగపూర్ ముఖ్యమంత్రి డేవిడ్ మార్షల్ తాను రాజీనామా యిస్తున్నట్లు విలేకరులతో వెల్లడించాడు. సింగపూర్‌కు స్వాతంత్ర్యాన్ని గురించి బ్రిటిష్ అధికారులతో మార్షల్ జరిపిన చర్చలు నేడు పూర్తిగా విఫలమయ్యాయి. బ్రిటిష్ కలోనియల్ కార్యదర్శి లెనాక్స్ బాయిడ్ తాను యీ సమస్యపై మళ్ళీ ఆలోచనకు సిద్ధమేనంటూ ఏమైనా సింగపూర్ శీఘ్రావసరాలు కమ్యూనిస్టునమస్య బ్రిటిష్ దృష్టిలో ఉండక తప్పదన్నాడు. సాగినా ఫలితముండని పరిస్థితిలో నేడు చర్చలు విఫలమయ్యాయని ప్రకటన వెల్వడింది.

జాతి శ్రేయస్సుకై ముందుచూపుతో తయారైన రెండో ప్రణాళిక

పార్లమెంటుకు ప్లానింగ్ కమిషన్ నివేదిక సమర్పణ

విలున్నట్లు మార్చుకోవచ్చునని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 15

పబ్లిక్ విభాగంలో 4800 కోట్ల అంచనా, ప్రైవేటు విభాగంలో 2400 కోట్ల పెట్టుబడి అంచనాలు గలిగి 25 శాతం జాతీయాదాయాభివృద్ధి, సత్వర పారిశ్రామికీకరణ, ఉద్యోగ స్థితిగతుల విస్తరణోద్దేశాలతో తయారైన (1956-61) ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై ప్లానింగ్ కమిషన్ అంతిమ నివేదిక ఈ వేళ పార్లమెంటులో ప్రతిపాదింపబడింది.

ప్రత్యేక ప్రధానాంశంలోనూ ప్రస్తుత నిబంధనలు అమృతసర్ కాంగ్రెస్ సమావేశ సందర్భంలో అందజేయబడిన పారిశ్రామిక సూత్రాలకు తేడాలేదు. దేశ సర్వతోముఖాభివృద్ధికి గ్రామీణ ప్రాంతాల అభ్యుదయానికు తయారు చేయబడిన యీ ద్వితీయ ప్రణాళికవల్ల 1960-61 ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడి రేటు 7 శాతం నుండి 11 శాతానికి పెరుగనున్నది. ద్వితీయ ప్రణాళిక తర్వాత జాతీయాదాయంలో 16 లేదా 17 శాతం స్థాయి చేరుకొనేవరకు పెట్టుబడి రేటు అధికం కావింపబడుతూ వస్తుంది. 1967-68 నాటికి జాతీయాదాయం రెట్టింపు కాగలదని, మనిషి ఒక్కంటికి జాతీయాదాయం 1973 నాటికి 74 కాగలదని ఆశింపబడుతున్నది.

అంచనాల వివరాలు

మొత్తం ప్రణాళికలో 19 శాతం అంటే గ్రామీణ పరిశ్రమలతోసహా 200 కోట్లు, పెద్ద పరిశ్రమలు గనుల వ్యవహారాలకు 690 కోట్లు కేటాయింపబడ్డాయి. రైల్వేలకోసం 900 కోట్లు ఖర్చు చేయాలని తలపెట్టబడింది. ఈ ప్రణాళిక ద్వారా మరో 15 సంవత్సరాలలో దేశమందు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఆరురెట్లు కాగలదని భావింపబడుతున్నది. ఇరిగేషన్ అవకాశాలు రెట్టింపు కాగలవు. ఈ ద్వితీయ ప్రణాళికలో వ్యవసాయం కమ్యూనిటీ అభివృద్ధులకు 11.8 శాతం కేటాయింపు జరిగింది. సాంఘిక సేవా వ్యవహారాలకు 19.7 శాతం ధనం కెచ్చింపబడగలదు.

నెహ్రూ ప్రసంగం

నేడు ప్రధాని శ్రీపండిత్ జవహర్ లాల్ నెహ్రూ ప్లానింగ్ కమిషన్ సమర్పించిన రెండవ పంచవర్ష ప్రణాళికయొక్క అంతిమ రిపోర్టును హర్షధ్వానాల మధ్య పార్లమెంటులో అర్పించారు.

లోకసభ ప్లానింగ్ కమీషన్ రిపోర్టుపైచర్చ మే 28నుండి ప్రారంభమవుతుంది. నలుగురు వ్యక్తులచే నియమింపబడిన ఉపసంఘంచేత రిపోర్టు క్లాజువారీ చర్చ జరుగుతుంది. ఉపసంఘం నేడు కేంద్రప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను కలిసి చర్చా విధానాన్ని నిశ్చయిస్తుంది. శ్రీ నెహ్రూ ప్లానింగ్ కమిషన్ రిపోర్టును గురించి ప్రస్తావిస్తూ ఇంతవరకున్న భ్యులు రిపోర్టుపై నిరీక్షించారు- ఇప్పుడు దానిని సముచితంగా చర్చించి రూపు దేశోపయోగకరంగా చేస్తారో చూడాల్సి ఉంది. ప్లానింగ్ కమిషన్ రిపోర్టు కఠిన సూత్రములమీద ఆధారపడి లేదు. అధిక సంఖ్యాక సభ్యులకు రిపోర్టులో ఏ అంశమైనా దేశాభ్యుదయానికి భంగకరమనితోస్తే దానిని తీసివేయవచ్చు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

"గతపంచవర్ష ప్రణాళిక లోపాలను దృష్టిపథంలో ఉంచుకొని యీ ప్రణాళికలో అనర్థకములనితోసే అంశాలను తొలగించవచ్చు. ఐదునంవత్సరాలు దీర్ఘకాలమని భావిస్తే ప్రణాళికా కాలాన్ని కార్యక్రమాన్నను సరించి సమయోచితంగా విభజించుకోవచ్చు. మనం 15,20 సంవత్సరాలవాళ దేశనిర్మాణ కార్యక్రమాన్ని సడుపవలసి ఉంటుంది కాబట్టి దాన్ని మనసరించి మనముందుకు నిర్దిష్ట కార్యాదరణ పథాన్ని నిర్మించుకోవాల్సి ఉంటుంది. ప్లానింగ్ కమిషన్ రిపోర్టు రెండు భాగాలుగా ఉంది. మొదటి భాగంలో ఆచరణీయాంశాలను స్థూలంగా విభజించారు. రెండవ భాగంలో స్కీముల ఆచరణ రీతులు వివరింపబడినవి. ప్లానింగ్ రిపోర్టు స్థూలస్వరూప రిపోర్టు ఇది వరకే మీదృష్టికి తేబడి మీ చే విమర్శింపబడి మీసలహాలనుపురస్కరించుకొని ఈనాటి రిపోర్టు రూపొందింపబడింది." ఈరిపోర్టుకాపీలు అన్ని భాషలలోకి అనతికాలంలోనే అనువదింపబడుతవని శ్రీ నెహ్రూ అన్నారు. ప్లానింగ్ యొక్క ముఖ్య అంశాలు కరపత్రాల ద్వారా త్వరలోనే ప్రచురింపబడుతాయి. 1956-57 సంవత్సరంలో రెండవ పంచవర్ష ప్రణాళిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు "నవభారత నిర్మాణం" అనే పుస్తకంలో ప్రచురింపబడుతాయని శ్రీ నెహ్రూ విశదీకరించారు. సుమారు మూడున్నర సంవత్సరాల క్రితం ప్రథమ పంచవర్ష ప్రణాళికా రిపోర్టును ప్రతిపాదించడం జరిగింది ప్రథమ పంచవర్ష ప్రణాళిక అమలులోకి వచ్చిన సంవత్సరం అరుమూసాలకు రిపోర్టును ప్రతిపాదించడం జరిగింది, కాని ప్రస్తుతం మాత్రం రెండవపంచవర్షప్రణాళిక అమలుజరిగిన ఐదువారాలలో ఈరిపోర్టును ప్రతిపాదిస్తున్నాం. ప్రణాళిక ప్రతిపాదన కాలంనుండే యథార్థంగా జరుగదని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

1975 నాటికి జనాభా 50 కోట్లు!

న్యూఢిల్లీ, మే 15

మరో 20 సంవత్సరాలలో మనదేశం జనాభా 500 మిలియనులు కాగలదని యీ వేళ పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక రిపోర్టు అంచనాలను బట్టి తెలుస్తున్నది.

కుటుంబ నియంత్రణ విధానం ఎంత అమలు జరిపినా యీ క్రింద చూపిన విధంగా జనాభా పెంపుదల తప్పదట.

1960-61 లో 408 మిలియనులు.
1965-66 లో 434 మిలియనులు.
1970-71 లో 465 మిలియనులు.
చివరకు 1975-76 లో 500 మిలియనులు. (యు. పి- ఐ)

డాక్టరయిన రాజాజీ

మద్రాసు, మే 15

డాక్టర్ ఆఫ్ లిటరేచర్ బిరుదుగలవారిని రాజగోపాలాచారిగారు వైద్యుడు కూడా అయినారు. ఆయన మొదటి రోగి గవర్నరు శ్రీప్రకాశ.

ప్రస్తుతము ఊటకమండలములో అస్వస్థులుగానున్న మద్రాసు గవర్నర్ శ్రీప్రకాశ రోగాన్ని డయాగ్నయిజ్ చేసి రాజాజీ ఒక మందును యిచ్చారు. ఆతరువాత శ్రీప్రకాశను చూసిన పిల్లా వైద్యాధికారి రాజాజీ చెప్పిన దాన్ని ధృవపరిచారు.

ఆరోగ్యమంత్రి శ్రీ ఎ. బి. పెట్టి ఈవిషయాన్ని విలేఖరులకు చెబుతూ బి.సి.సి.వ్యతిరేక ఉద్యమ సందర్భంలో రాజాజీ అనేకవైద్య పుస్తకాలు చదివి వైద్యుడయ్యాడని ఆయనన్నారు.

అయిజ శిబిరం

శ్రీ ఎం. నరసింగరావు ప్రసంగం

అయిజ, మే 15

ప్రదేశ భారత సేవక సమాజం కన్వీనరు శ్రీ మందులు నర్సింగరావుగారు 12వ తేదీన శిబిరమును పర్యవేక్షించిరి. వ్యవస్థను విద్యార్థుల క్రమశిక్షణమును బాగుగా తిలకించి శిక్షణ తరగతిలో ఉపదేశము చేసిరి. దేశములో భావి పౌరులుగా మిమ్మల్ని తయారు జేయు అధ్యాపకులపై ఎక్కువ బాధ్యత కలదనియు, వీరికున్న బాధ్యతయే పోలీసుఉద్యోగికిగాని తాసీల్దారుకు కానిలేదన్నారు.

"సేవాభావమును పెంపొందించుకొనినచో ఏ పైనను సాధింపగలదు. స్కూలులో నేర్చుకొనువిద్య యేకాక మీరు బైటకూడ ఎంతో నేర్చుకొనవలసియున్నది. ఇట్టిశిక్షణ శిబిరములు విద్యలోని భాగమేయని గ్రహించండి; బుద్ధిశక్తితో కాయముగా జేయుటతో దేశము త్వరితముగా కష్టపురోభివృద్ధిని పొందగలదు." టీచర్లు నేర్పుచున్నారు. ప్రదర్శకులు ఫిల్మ్‌లు జూపుచున్నారు. డాక్టర్లు ఆరోగ్యము జూచుకొనుచున్నారు. ఇదంతా కష్టమైందుకో మీకు తెలుసా? చదువుకొన్నవారుకూడా దేశమునకై కష్టించవలెననియు కల్పెత్తనం చేయుచు బైట కాలర్ ఐడియా ఇక సాగదనియు బోధించిరి అని ఆయనన్నారు.

శ్రీనివాసరావు ఎక్లేకర్ ప్రసంగం

12 వ తేదీన హైదరాబాద్ శాఖ ఉపమంత్రి శ్రీ శ్రీనివాసరావు ఎక్లేకర్ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"కమ్యూనిటీ ప్రాజెక్టు పథకాన్ని నిందించినవారే తరువాత దీని ఘనతను ఒప్పుకొనిరి. రెండవ పంచవర్ష ప్రణాళిక 32 కోట్ల ప్రజానీకమునకు లాభము కలిగింపగలదు. విద్యార్థుల ఈ నిర్మాణ కార్యములో గ్రామ ప్రజలకు సహకారము గలిగి ఒక కొత్త శక్తి నందయమైనట్టి శక్తి నందయమే ప్రభుత్వ శక్తి" తాసీల్దారు మౌ॥ అధికార్లు ఒత్తిడితో కొన్ని పనులు జేయింపవచ్చు కాని యిది యీ కాలములో సరిపోయే పనికాదు. పెట్టి కాకీరీల కివ్వడు స్థానంలేదు. స్వయం సమృద్ధమే నేటి ప్రభుత్వ లక్ష్యం".

పెనుకబడినవారినిముందుకు తెచ్చు ప్రభుత్వము అఖండమైనకృషి చేయుచున్నది. ఎక్కువ భూమిగల వారితో భూమిలేని వారికి భూములనప్పిందుటకు ప్రభుత్వము వారి భూదానంక్రమణ విధానము వినోబాజీ గారి భూదాన విధానము ఎంతో ఉపకరించుచున్నవి. కొంత కాలములోనే సామ్యవాద విధానములో మన దేశముయొక్క సంపద సమాన స్థాయిలో రాగలదు.

ఖాట్మండులో ఘోర విమాన ప్రమాదం

మొత్తం 28 మంది ప్రయాణీకుల్లో 20 మంది మంటల్లో మాడిపోయారు

ఖాట్మండూ, మే 15

సిమానుండి ఖాట్మండుకు ప్రయాణం చేసిన బి.ఎ.సి. డకోటా విమానం ఈమధ్యాహ్నం 2-54 నిముషాలకు ఖాట్మండులో దిగుతూ ఒక గుంతలో పడిపోయి మండిపోయినందున 20 మంది ప్రయాణీకులు మంటలలోమాడి చనిపోయారు.

ఇంతవరకు పాతుకపోయిన సంకుచిత దృక్పథము పూర్తిగా మాయమైపోవలసియున్నది. యిన్నాళ్ళు మనకుటుంబపోషణమే మనజీవితము యొక్క పరమావధియని తలచితిమి. అయితే యిప్పుడు ఈదేశమే ఏకైక కుటుంబముగా తలపవలెను. ప్రజలు తమ కాఠిన్యతల నుత్తరించి గి నమ్మకముతో కార, క్షీక్షతో పనిజేయవలెను. విద్యార్థుల సేవాభావములోనే గౌరవముగలదని గుర్తుంచుకొనవలయును" అని ఉద్ఘాటించిరి.

శ్రీ బి. బి. రాజు ప్రసంగము

12 వ తేదీన మాజీ మంత్రి శ్రీ బి. బి. రాజు తన ప్రసంగంలో యిలా అన్నారు:

"కృష్ణా, తుంగభద్రా మధ్య ప్రదేశమైన మీ అయిజ గ్రామము విజయనగర సామ్రాజ్య కాలమునుండియే శాంతికి నిలయమైనది. పూర్వ కాలములో కోటగోడల నిర్మించి బైటి ప్రపంచముయొక్క సంబంధములేకుండగాజేసుకొంటిమి. ఇప్పుడు గ్రామ గ్రామములకు రోడ్లు నిర్మించి బైటి సంబంధముల కెంచుకొనుచున్నాము.

మీరిప్పటికి శాంతి మూర్తులై సేవా భావములోవచ్చి పనిజేయుచున్నారు. ప్రపంచమంతటయిప్పుడు కోరుచున్నది శాంతిని. రెండవ యుద్ధములో ఓడిపోయిన దేశములు యిప్పుడు కోలుకొంటున్నవి. కాని గెలిచిన దేశము తమకు గలిగిన నష్టములై దుఃఖిస్తుచున్నది. ఇప్పుడు నమ్మజీవన విధానమే మానవ జీవిత లక్ష్యమని అందరికి తెలిసిపోయినది. ప్రతి విషయములో ప్రభుత్వ సత్తా, రాజకీయ యంత్రము ప్రజల ఆర్థిక సామాజిక రంగాలలో కార్యక్రమాలు గజేసుకొనుప్రజాశక్తి సందయముతో తన శక్తిని ప్రయోగించి యెంతగొప్ప పనినైనా జేయగలదు. భూదానం వంటి సాధనతో ఎన్నాళ్ళయినా సామ్యం రాజాలదని తమ స్వంత అభిప్రాయం.

శ్రీ పాగ పుల్లారెడ్డి, ఎం. ఎల్. ఏ. వందన సమర్పణం చేశారు.

వైమానికులు ముగ్గురు, విమానపు ద్వారంచేరువన కూర్చున్నవారు కిటికీ మాత్రం గాయాలతో బైట పడినారు.

ఈ విమానంలో మొత్తం 28 మంది ప్రయాణీకులున్నారు.

ఈవిమానం రన్‌వేలోదిగి ఆఖరుకు బ్రేకువేయడంతో త్రుళ్ళింతకు గురై దగ్గరి గుంతలోపడి ఒకఇంటికి కొట్టుకుంది ఈదెబ్బకు ఆఇంటిలోని ముదుసలికూడా చనిపోయాడు.

ఈవిమానం ఆఇంటి ప్రక్కగల మరోఇంటిపైను కూడా కూల్చినందున అందులోని మరోముగ్గురు కూడా చనిపోయినట్లు తాజావార్త

మూడు పైలెంజనులువచ్చి గంటసేపు తంటాలుపడి మంటలార్చాయి.

సాయంత్రానికి 16 శవాలను మాత్రం బయిటికి తీయగలిగారు.

నేపాల్ రాజవంశీయులు ప్రమాదము జరిగిన స్థలానికి వచ్చి చూసి తమ సానుభూతి వెల్లడించారు.

యు-పి-ఐ

హైద్రాబాద్ స్టేట్ బ్యాంకు లీనీకరణ

త్వరలోనే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టబడగలదట

న్యూఢిల్లీ, మే 15

హైద్రాబాద్ స్టేట్ బ్యాంకును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడానికి ఉద్దేశించే బిల్లు ఒకటి త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టబడగలదు.

నేడీ సమాచారాన్ని రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో రిజర్వ్ బ్యాంకు గవర్నర్ పద్మజ మంత్రి శ్రీ అరుణ దండ్రగుహా తెలియజరిచారు.

రాష్ట్ర ప్రభుత్వాలతో అసోసియేషన్ అయిఉన్న ఏ బ్యాంకునుగాని యింతవరకూ స్టేట్ బ్యాంకాఫ్ ఇండియాలోలీనీకరించలేదనియింకా యీబ్యాంకుల లీనీకరణ విషయాలు పరిశీలనలో ఉన్నాయనీ ఆయన అన్నారు. శ్రీ కిషన్‌చంద్ అనుబంధ ప్రశ్నకాయన జవాబిస్తూఇండియాలోని అన్ని బ్యాంకులపైన రిజర్వు బ్యాంకు కంట్రోల్ అధికారం ఉన్నదనీ రాష్ట్ర ప్రభుత్వంతో అసోసియేట్ అయిన బ్యాంకులపై కంట్రోలు లేదనీ తెలిపారు.

హైద్రాబాద్ స్టేట్ బ్యాంకు జాతీయీకరణలో ఎందుకాలవ్యయం జరుగుతున్నదని కిషన్‌చంద్ ప్రశ్నించారు. అందుకు శ్రీనుహా జవాబిస్తూ యీ విషయం రిజర్వుబ్యాంకు స్టేట్ బ్యాంకాఫ్ ఇండియాలమధ్య ఆలోచింపబడుతున్నదన్నారు.

వ్యవహారంతేల్చడానికింతకాలం పడుతుందని శ్రీ నుహాంతి అడుగగా శ్రీ నుహా త్వరలోనే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టబడగలదన్నారు.

(యు-పి-ఐ)

అవామీలీగ్‌తో కోయిలిషన్

ప్రస్తావనేలేదని రిపబ్లికన్ పార్టీ నాయకుని వివరణ

లాహోర్, మే 15

పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి డా॥ ఖాన్ సాహెబ్ నిన్న ఒకఇంటర్వ్యూలో జాతీయ శాసనసభలో రిపబ్లికన్ పార్టీ, అవామీలీగ్‌కోయిలిషన్ ప్రస్తావనే లేదన్నారు.

పెషావర్‌కు బయలుదేరు తూ డా॥ ఖాన్ సాహెబ్ రిపబ్లికన్ పార్టీ ప్రధాని మున్నాదలీని బలపరుస్తుందిగాన అవామీలీగ్‌తో మిశ్రమమంత్రి వర్గానికి ప్రయత్నించే ప్రశ్నేలేదని ఆయనన్నారు.

డా॥ ఖాన్ సాహెబ్ ఖండించిన జాతీయ శాసనసభలో 15 గురు ఎం-పీలు బలపరిచే రిపబ్లికన్ పార్టీ అవామీలీగల కోయిలిషన్ సాధ్యమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. డా॥ ఖాన్ సాహెబ్ ముఖ్యమంత్రిగా ఉండరాదని ముస్లిం లీగ్ తీర్మానించిన దృష్ట్యా డా॥ఖాన్ సాహెబ్ ముఖ్యమంత్రిగా కొనసాగే విషయమై ప్రధాని మున్నాదలీ పైఖరిపై ఈ విషయం ఆధారపడి ఉంటుందని తెలుస్తున్నది.

సుహ్రావర్దీ వివరణ

లాహోర్, మే 14: అవామీలీగ్ నాయకుడు శ్రీ హెచ్-ఎస్ సుహ్రావర్దీ కేంద్రం అవామీలీగ్ రిపబ్లికన్ పార్టీల కోయిలిషన్ ప్రశ్నేలేదని నేడిక్కడన్నారు.

రిపబ్లికన్ పార్టీ కేంద్ర మంత్రి వర్గాన్ని బలపరచడానికి నిర్ణయించినదని అవామీలీగ్ జాతీయ శాసనసభలో ప్రతిపక్షమనీ, అందువలన రెంటిమధ్య కోయిలిషన్ సాధ్యపడదనీ అన్నారు.

ప్రథమ ప్రణాళికకు 350 కోట్లవరకు లోటు

మధ్యలో ఎంతఅంచనాపెంచారో అంతా వృథాఅని వెల్లడి

న్యూఢిల్లీ, మే 15

ప్రథమ పంచవర్ష ప్రణాళికకు ఉద్దేశింపబడినది- 2560 కోట్లఖర్చులో దాదాపు 350 కోట్లలోటు ఏర్పడి అనలు 2000 కోట్ల వరకు మాత్రమే ఖర్చయినట్లు నేడు పార్లమెంటులో ప్రతిపాదింపబడినప్లానింగ్ కమిషన్ నివేదికలో ఉదాహరింపబడింది.

1952 లో ప్రథమ ప్రణాళిక అంచనాపెంచబడింది. ఆ పెంచబడిన పంతమేరకు లోటు యేర్పడినట్లుగా నేటి నివేదికలో స్ఫురింపగలదు.

పరిశీలనప్రణాళిక ఫలితాలుమాత్రమిలా ఉన్నాయి:

అయిదేళ్ళలో నగర జాతీయాదాయం 18 శాతం అధికమైంది. ఈ జాతీయాదాయం అధికత 1950-51లో 9110కోట్లనుండి 55-56 లో 10800 కోటయినదన్న మాట. వ్యక్తి ఆదాయం 11 శాతం, వ్యక్తి ఖర్చుశక్తి 9 శాతం హెచ్చింది.

ఆహార ధాన్యాల ఉత్పత్తి 20 శాతం హెచ్చింది. ప్రతి ఉత్పత్తి 45 శాతం, మునగింజలు 8 శాతంహెచ్చినవి. అదనంగా 6 మిలియన్ ఎకరాలు సాగుకు తేబడినాయి. చిన్న ఇరిగేషన్ ప్రణాళికలవల్ల 10 మిలియన్ ఎకరాలు లాభంచెందాయి.

రెండో ప్రణాళికలో ఉద్యోగావకాశాలు

నేడు ప్రతిపాదింపబడిన ద్వితీయ ప్రణాళికనివేదిక ప్రకారం 9.6 మిలియన్ మందికి ఉద్యోగాలు లభించగలవని తెలుస్తున్నది.

యు-పి-ఐ

అయిదో ప్రణాళిక అంతానికి-

జాతీయాదాయం, వ్యక్తి ఆదాయం అంచనాలు

న్యూఢిల్లీ, మే 15

అయిదవ పంచవర్ష ప్రణాళికాంతానికి అంటే 1971-76 అంతానికి జాతీయాదాయం 27270 కోట్లకు పెరుగగలదని అంచనా వెల్లడింపబడింది.

ఈ జాతీయాదాయం ప్రథమ ప్రణాళికాంతానికి 10800 కోట్లు, ద్వితీయప్రణాళికాంతానికి 13480 కోట్లు ఉన్నట్లు అంచనా. అయితే వ్యక్తి ఆదాయంకూడా అయిదో పంచవర్షప్రణాళికాంతానికి రు. 545 కాగలదట. ఇదే అంచనా ప్రథమ ప్రణాళికాంతానికి రు. 281 ఉంది, ద్వితీయ ప్రణాళికాంతానికి రు. 331 అవుతుందట. (యు- పి- ఐ)

రష్యన్ రచయిత ఆత్మహత్య

మ్యూనిక్, మే 15

ప్రఖ్యాత సోవియట్ రచయిత అలెగాండ్రిఫదీవ్ ఆదివారంనాడు ఆత్మహత్యచేసుకొని చనిపోయినట్లు నేడు టాస్ వార్తానంస్థ శోకగీతం ఇచ్చింది.

సోవియట్ ప్రభుత్వ సాయంలో ఇతడుకాక మరిఇద్దరు- ఎస్సేనిన్, వాడిమిర్ మయాకోవిస్కీలుకూడా ఆత్మహత్యచేసుకొని చనిపోయిన రచయితలే.

రాష్ట్ర శాసనసభ

జులై 20నుండి ఆగస్టు 14వరకు వీడియోలు సమావేశం

హైద్రాబాద్, మే 15

హుయిద్రాబాదు శాసనసభ వర్షాకాల సమావేశం జులైలో జరుగుతుంది.

జులై 20 నుండి ఆగస్టు 14 వరకు శాసనసభ సమావేశం కాగలదని తెలుస్తున్నది. ఇదే సమష్టి శాసనసభ వీడియోలు సమావేశం కాగలదు.

(ఎం ఎల్- ఎస్)

రైల్వే ఫైర్మన్ సమ్మె

సికింద్రాబాద్ సెక్షన్‌లో రైళ్లరాకపోకలకు ఆటంకం

సికింద్రాబాద్, మే 15

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో ఫైర్‌మన్‌లు నేడుసమ్మె చేసినందున డోర్నకల్-భద్రాచలం సెక్షన్‌లోని రెండు స్టాసింజర్ బండ్లు, డోర్నకల్-సింగరేణి సెక్షన్‌లోని రెండుబండ్లు నేడు రద్దుపరచబడినాయి. కాజీపేట నుండి వెళ్ళవాడపోయే 397 డౌన్ స్టాసింజరు డోర్నకల్-వెళ్ళవాడలమధ్య నడువలేదు- 334 అప్ కాజీపేటలోను, 329 డౌన్ డోర్నకల్లులోను నిలిపివేయబడినాయి-

బెల్లంపల్లి- బల్లార్షా, సికింద్రాబాద్-వాడిసెక్షన్లమీదకన్న మిగిలిన గుడ్సుబండ్లుకూడా నేడు నిలిచిపోయాయి.

నేడు సమ్మెచేసిన ఫైర్మన్‌లు హయ్యర్ గ్రేడ్‌ను కోరుతూ సమ్మె చేశారు. ఈకోర్కెనుతీర్చడం స్థానికాధికారుల అధికారాయిత్తిలోనిదికాదని తెలుపబడిందికూడా.

కాజీపేట, డోర్నకల్, బెల్లంపల్లిలలో సమ్మెచేస్తున్నవారికి రేపు పనిలోనికి వెళ్ళవలసిందిగా యూనియన్ ప్రతినిధులు కోరారనీ రేపటికి సమ్మెఆగగలదని తెలుస్తున్నది.

(యు- పి- ఐ)

నగర ముస్లిములకు 40 శాతము

మున్సిపల్ ఎన్నికలలో సముచిత స్థానం

హైద్రాబాద్, మే 15

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రముఖుడు శ్రీ యమ్ ఏ రషీద్ ఒక ప్రకటనలో ఇలా తెలుపుతున్నారు: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు నగరమున్సిపల్ ఎన్నికలలో పోటీచేయడానికి 40శాతము సీట్లను ప్రదేశ్ కాంగ్రెస్ సివిక్ బోర్డు తరపున ముస్లిములకు కేటాయించారని విని మేము సంతోషించాము. ఈనాటికైనా హైద్రాబాదు ముస్లిములకు నగరంలో మున్సిపల్ సీట్లు వరకైనా సముచిత స్థానం లభించడం అనందకరమైన విషయమని భావిస్తూ, శ్రీ నరసింగరావుగారికి మాతరపున ధన్యవాదాలర్పిస్తున్నాము.

రైతులకు ఇబ్బంది

బండిపట్టాల కరువు

దేవరకొండ, మే 13

11-5-56 దేవరకొండ మరియు నల్లగొండ రైతులకు ఇసుక కంట్రోలు కావటం వలనబండిపట్టా మరియు శిఖము కరువైపోయి నల్లగొండ శ్రీకలక్టర్ గారిఅధ్యక్షతన ప్లానింగు కమిటీలో ఈ విషయం రిజ్వులేషన్ పాస్ చేసి గౌర్నమెంటు వారితో కోరడమైనది. సుమారు 4-5 మాసములనుండి బండిపట్టాలు దొరకనందున రైతులు చాలా అసౌకర్యపడుతున్నారు. కావున గవర్నమెంటువారు కంట్రోలుకారికి ప్రాయగలరని దేవరకొండశాలూకా రైతులు కోరుచున్నారు.

విజయవాడలో డ్రయినేజి నిర్మాణం

మంత్రి శ్రీ కళాంకటరావుచే ప్రారంభోత్సవం

విజయవాడ, మే 15

రు. 73లక్షలతో విజయవాడలో ఉద్దేశింపబడిన భూగర్భ డ్రెయినేజి ప్రణాళికకు ఆంధ్ర ప్లానింగ్ ఆరోగ్య మంత్రి శ్రీ కళాంకటరావుగారు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రణాళిక 1956-57 నుండి 8 సంవత్సరాల కాలంలో పూర్తవుతుందని అంచనావేయబడింది. రు. 3 లక్షల విలువగల పైపులు కొనబడినవి.

ఆంధ్ర శానిటరీ ఇంజనీరు శ్రీ కె. బి. కోయిల్ ఈ సందర్భంలో వివరణాత్మకమైన నివేదికను సమర్పిస్తూ రాష్ట్రంలోని 85 మునిసిపాలిటీలలో 19 పట్టణాలకు రక్షణ నీటి సరఫరా యిప్పటికే ఉన్నదన్నారు. విజయవాడకు ఉద్దేశింపబడిన ప్రస్తుత డ్రెయినేజి పథకం ఒకలక్ష, 47 వేల మంది ప్రజలకు వినియోగపడగలదని అన్నారు.

శ్రీ కళాంకటరావుగారు పంకు స్థాపనను చేస్తూ యితర పట్టణాలలో కూడ యిట్టి పథకాలు చేపట్టబడగలవని ఆశాభావాన్ని ప్రకటించారు. ఆపట్టణాల ఆరోగ్యాభివృద్ధికి అవి దోహదం చేయవచ్చునన్నారు. జాతీయ సేవింగ్స్ నిధికి ఉదారంగా విరాళాలు యివ్వాల్సిందిగా ఆయన ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మూడు కోట్ల ఆంధ్రులలోని ప్రతి ఒక్కరూ విన్న మొత్తాల పథకాలలో ఒకవారంరోజుల ఆదాయాన్ని కేటాయించితే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా అమలు జరుపబడగలదన్నారు. జాతీయ ప్రణాళికను జయప్రదంగా అమలు జరపడం వలననే జీవనస్థాయి పెరగగలదని వ్యక్తిగతరాని మూసాదాయం రు. 25 వరకు పెరగగలదని ఆయనన్నారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఎం.ఎల్.సి; ఈ పంకుస్థాపనోత్సవానికి అధ్యక్షత వహించారు.

విజయవాడ మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ పి. గణపతిరావు మంత్రికి సత్కారసత్రం సమర్పించారు.

ఉద్యోగాలు చేసే స్త్రీలకు హాస్టళ్ళు

వివిధ నగరాలలో నిర్మించ సంకల్పం

న్యూఢిల్లీ, మే 15

కేంద్ర సాంఘిక సంక్షేమసంఘం సోమవారంనాడు శ్రీమతిదుర్గాబాయ్ దేశముఖ్ అధ్యక్షతలోసమావేశమై పెద్ద నగరాలలో ఉద్యోగాలు చేసే స్త్రీలకు హాస్టళ్ళను ప్రారంభించే ప్రశ్నను పరిశీలించడానికి నియమించిన కమిటీ నివేదికపై చర్చ జరిపింది.

గుమాస్తాలు, టైపిస్టులు, నర్సులు టెలిఫోన్ ఆపరేటర్లు మున్నగు రు. 200కు తక్కువ వేతనం వచ్చే ఉద్యోగులకే ఈహాస్టల్సును ఏర్పాటుచేయాలని సంఘం అంగీకరించినది.

ఈ హాస్టళ్ళ ఏర్పాటుకు అనధికార జాలంటరీ సంస్థల సహకారాన్ని స్వీకరించాలని కేంద్ర సాంఘిక సంక్షేమసంఘం భావిస్తున్నది. సంఘం అన్ని సంస్థలకు భవననిర్మాణం పర్యవేక్షక బృంద వేతనాలు మున్నగు వాటికయ్యే ఖర్చునిస్తుంది.

ఒకే నగరంలో కాల ఎక్కువగా ఈ హాస్టళ్ళను నెలకొల్పరాదని, నగరంలోని అన్ని ప్రాంతాలలో పని చేసే స్త్రీల అవసరాలు తీరేటట్లు అని ఏర్పాటుచేయబడాలని నిర్ణయించినది.

సాయుధ దళంలో సోవియట్ కోత

మాస్కో, మే 15

వచ్చే సంవత్సరం మే 1 నుండి తమ సైన్యంలో 1,200,000 మందిని తగ్గించడానికి నిర్ణయించినట్లు సోవియట్ రష్యా ప్రకటించినది.

మూడు విమానదళ డివిజన్లతో 13 డివిజన్లు, 30,000 మంది సిబ్బందులు మూసివేయనున్నారు. ఉపసంహరించుకోబడగలరని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

దుర్ముఖ సం॥ వైశాఖ శు॥ సప్తమి
రా. 11-45 పుష్య ఉ. 6-53
ఆర్ద్రే రా. 5-35
రా. 8. 7-2 మొ; 8-32 వరకు.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1956 మే 16
బుధవారము

ప్రభుత్వోద్యోగులు-రాజకీయాలు

ఈ నెల 11 వ తేదినాడు తిరువేంద్రములో తిరువాన్కూరు-కొచ్చిన్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమావేశ మొకటి జరిగినది. ఆ సమావేశమును మన దేశమందలి సీనియర్ సివిలియన్ అధికారులలో నొకరై ప్రస్తుతము తిరువాన్కూరు-కొచ్చిన్ రాష్ట్రములో ప్రభుత్వ సలహాదారుగా నున్న శ్రీ పి. ఎస్. రావుగారు ప్రారంభించిరి. వారు తమ ప్రారంభోపన్యాసములో "....ప్రభుత్వోద్యోగికి రాజకీయాలు లేవు. ప్రజల యొక్క అత్యధికమైన శ్రేయస్సుకొరకు న్యాయము యొక్క హద్దులను అతిక్రమించక ప్రతి ఉద్యోగి తన అధికారాలను నిర్వహించవలెనని ప్రభుత్వము ఆశించుచుండును" అని తెలిపి, ఒకవిధముగా ప్రభుత్వోద్యోగులను హెచ్చరించియున్నారు. శ్రీ రావుగారివంటి అపారమైన అనుభవముగల ఉన్నతోద్యోగిచేసిన యీ హెచ్చరిక ప్రత్యేకముగా గమనించదగియున్నది. ఇటువంటి హెచ్చరిక చేయవలసిన పరిస్థితులు మన దేశమున యేర్పడియున్నవని గమనించి కాబోలు శ్రీ రావుగారు యీ విధముగా ఉద్ఘాటించినారు.

శ్రీ రావుగారు చేసిన హెచ్చరిక సరియైనదని మన దేశములోని వివిధ రాష్ట్రాల పరిస్థితులు వెల్లడిచేయుచున్నవి. ప్రభుత్వోద్యోగులు రాజకీయాలలో పరోక్షముగా చేయి కల్పించుకొనుచున్న నిదర్శనాలు కనుపించుచున్నవి. ఇటువంటి పరిస్థితి కోరదగినదికాదు. ముఖ్యముగా ప్రజాస్వామిక ప్రభుత్వాలను నిర్వహించు మన నాయకులు యీ పరిస్థితిని తొలగించుటకై గడిన చర్యలను తీసుకొనుట అత్యవసరమైయున్నది. ప్రజలలో అభిప్రాయ భేదాలకు అవకాశము నిచ్చు వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనియో, లేక ప్రభుత్వానికి ప్రజలకు మధ్య స్నేహసంబంధాలపై దుష్ట ప్రభావము కలుగజేయు పనులలో సంబంధము పెట్టుకొనుట వలననో, యీనాడు కొందరు అధికారులు తమ స్వార్థ ప్రయోజనాలను సాధించుకొనుటకై ప్రయత్నాలు గావించు నిదర్శనాలు కొన్ని కనుపించుచున్నవి. సాహిత్యమనియో, సహకారమనియో, సాంఘిక సేవయనియో లేక మరియే నెపము పెట్టుకొనియో కొందరు ప్రభుత్వోద్యోగులు ప్రజా సంస్థలకు సంబంధించిన జగడాలలో, వాదోపవాదాలలో ప్రవేశించి సంఘర్షణలలో పాల్గొను నిదర్శనాలు కొన్ని కనుపించుచున్నవి. యేదో యొక క్రొత్త సంస్థను పెట్టవలెననియో లేక యేదో యొక సంస్థ యెన్నికలలో పాల్గొని ప్రాబల్యము వహించవలెననియో ఉబలాటపడి, అందుకొరకై ప్రభుత్వ కార్యాలయాలలో తమ పనులనుకూడ వదలిపెట్టి పరిభ్రమించు ప్రభుత్వోద్యోగులు కొందరు కనుపించుచుందురు. పత్రికలలో ప్రచారముపై అమితముగా మోజుపడు ప్రభుత్వోద్యోగులు కొందరు కనుపించుచున్నారు. రాజకీయ నాయకులకన్న యెక్కువగా పత్రికలలో ప్రకటనలు గావించుచు, సొంత డబ్బా కొట్టుకొనుచు ఊరేగు ఉద్యోగులు కొందరు కనుపించుచున్నారు. కొన్ని సందర్భాలలో కొందరు మంత్రి సత్తముల ప్రోత్సాహముకూడ ఇటువంటి పనులకు లభించుట శోచనీయము. ఫలానా మంత్రి చేత యే పనియైన చేయించగలనని చెప్పి ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన వార్తలు కొన్ని మా చెవులో పడినవి. బహుశా ఇటువంటి సంఘటనలను పరిశీలించియే కాబోలు శ్రీ పి. ఎస్. రావుగారు యీ విషయమై హెచ్చరిక గావించినారు. ఈ హెచ్చరిక సు అన్నిరాష్ట్రాలలోని ప్రభుత్వోద్యోగులు గమనించుట అవసరము. ప్రజాహితరంగములో పనిజేయువారి జగడాలతో అభిప్రాయ భేదాలతో ప్రభుత్వోద్యోగులు యెంత దూరముగా ఉండిన అంత మంచిది. అప్పుడే వారు తమ కర్తవ్యములను సక్రమముగా పాటించగలరు.

ఇటీవల ఉద్యోగ నియమాలకు సంబంధించిన క్రమశిక్షణ సడలుచున్నది. ప్రభుత్వోద్యోగి నియమావళి సక్రమముగా పాటింపబడక, ఉల్లంఘింపబడుచున్న నిదర్శనాలు కనుపించుచున్నవి. ప్రచార వ్యామోహము, అనవసర కార్యాలయాలలో జోక్యములకు ఉద్యోగులు గురియైనచో పరిపాలనా నిర్వహణలో చిక్కులు కలిగి దానిపైన ప్రభావము ప్రభుత్వముమీద పడగలదు. అందుచేతనే కాబోలు ప్రధాని నెహ్రూగారు యీ మధ్య రెండు మూడు మారులు ఉద్యోగుల యొక్క నడవడినిగూర్చి తమ ప్రసంగాలలో ప్రస్తావించియుండిరి. గడచిన నెల ఆఖల భారత కర్షకుల సమావేశము ఢిల్లీలో జరిగినప్పుడు, ఆ సమావేశమున మాట్లాడుచు శ్రీ నెహ్రూ అధికారుల కార్యకలాపాలను, మనస్తత్వమును తీవ్రముగా విమర్శించియుండిరి. మొత్తముమీద మన రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఉద్యోగ బృందము శ్రీ పి. యస్. రావుగారు చెప్పిన మాటలు గమనించుట అత్యవసరము.

కన్నవీ - విన్నవీ

'ముద్దసాని'

ధ్వని ఉంటేనే ప్రతిధ్వని అంటూ ఉంటుంది కాని ధ్వనిఉన్న చోటల్లా ప్రతిధ్వని ఉండదు. దాని కొక ప్రత్యేక (స్థానం) సమయం ఉంటుంది. పోగా ప్రతిధ్వనికి మూలం ధ్వనియే కాబట్టి ధ్వనికి భిన్నంగా ప్రతిధ్వని ధ్వనించదు. ధ్వనికి ప్రతిధ్వని ధ్వన్యాత్మకంగా ఉంటుందేమోగాని తద్భిన్నంగా ఉండదుగదా? కాని 'మంచికుచి'వారు ధ్వని-ప్రతిధ్వనులలో మూలపదమైన ధ్వనిని వెనక్కునెట్టి తాత్కాలికమూ, నశ్వరమూ ఐన రెండవ పదానికే అధిక ప్రాముఖ్యము వ్రేయడము హాస్యాస్పదమగు విషయమేకదా!

ఈ ఉభయ నగర సివిక్ బోర్డులపై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రకటిస్తూ 113 గురు సభ్యులలో 60 మంది సంతకాలుచేసి పక్షనేత కాంగ్రెస్ అధ్యక్షునికి అందచేసిన విజ్ఞాపన పత్రాన్ని చూచి కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద పరవశులైనారని 'స్వదేశం' తప్పినవారు ధ్వనిశూన్య ప్రతిధ్వనిని ప్రతిపాదించారు. అసలు వార్త ననుసరించి కాంగ్రెస్ అధ్యక్షులు పత్రికా ప్రతినిధులతో నగర సివిక్ బోర్డుపై చేసిన విశ్వాస రాహిత్య తీర్మాన విజ్ఞాపనా పత్రం తమకు చేరిందనీ, అలా జరగటానికిగల కారణాలేమిటో విచారిస్తానని కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారేకాని ఆవార్తపై వారికి సంతోషంగాని విషాదంగాని కలిగినట్లు ఆక్కడ చేరిన పత్రికా విలేఖరులు కెవ్వరికీ తెలియని విషయం ధ్వని-ప్రతిధ్వనులలో ఎలా ప్రతిధ్వనించిందో అగమ్య గోచరంగా ఉంది. ఇకపోతే మీ స్నేహితుల ప్రాతినిధ్యాన్ని గురించి శ్రీ జె. వి. మాట్లాడుతూ వారికి నగరంలో ఉచిత ప్రాతినిధ్యాన్ని ఇవ్వాలని అన్నారు. ఉచిత ప్రాతినిధ్యమంటే సామర్థ్యమూ, అర్హతాలేని ప్రాతినిధ్యమనీ, మూతా ప్రాతినిధ్యమనీ, మత ప్రాతినిధ్యమనీ సంకుచిత అర్థాలను 'ప్రతిధ్వనించడం' జరిగింది. ప్రతిధ్వని కారకులు మూటిమాటికి అభ్యర్థుల అర్హతలపై, 'ఊక'వేళారుగాని అసలు మున్సిపల్ ఎన్నికలకు పోటీచేయు అభ్యర్థులకు ఉండవలసిన యోగ్యత లేవో విశదీకరించలేదు. అర్హత అంటే జ్ఞాపకం వచ్చింది! మనదేశానికి వెన్నెముక యనదగు పార్లమెంటు సభ్యుల అర్హతల నియమకం విషయంలో మనరాజ్యాంగం చూపిన ఔదార్యాన్నైనా ప్రతిధ్వని కారులు మున్సిపాలిటీలకు పోటీ చేయు అభ్యర్థుల విషయంలో చూపించే టట్లులేరే!

ప్రతి ధ్వనికారులు ఏవిషయాన్ని తలకించినా అందులో ముతాలు, గ్రూపు ఖండీలు తప్ప మరొకటి గోచరించే వస్తు సమదాయమంతా చమురు మయంగానే ఉంటవని" వీరి లాంటివాళ్ళను చూచే కాబోలు ప్రాసుకున్నారు. యథార్థాన్ని పరిశీలిస్తే నగరసివిక్ బోర్డులోనే మునలం ఆవిర్భవించుటవల్ల అన్యక్షునిలో సహ ఉన్న ఏడుగురు సభ్యులే ఒకరొకరు గుర్తించుకోలేనంత స్థితికి వచ్చారు. నగరసివిక్ బోర్డుఅధ్యక్షుడే సివిక్ బోర్డుఅభ్యర్థులకు టికెట్లుఇచ్చు పద్ధతి అసమంజసమైనదని తన అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగాపోర్టులోవ్రాసి ఉంచారు. ఈవిధంగా నగర సివిక్ బోర్డు సభ్యులకే ఖండరులయిన సానుభూతి లేనప్పుడు ఇతరులకు అభ్యర్థులపైగాని వారి భవ్యలపైగాని ఏమిసానుభూతి ఉంటుందో పరిశీలి చితర్కించుకుంటారు.

... ...

నేడూ రేపుఢిల్లీలో హైద్రాబాద్ రాష్ట్ర విచ్ఛిత్తివల్ల కలుగనున్న పరిణామాలన్నింటిపై బొంబాయి, మైసూరు, ఆంధ్ర, హైద్రాబాదు ప్రధాన కార్యదర్శులు సమావేశమై సమగ్ర చర్చలు జరిపి ఒక నిర్ణయానికి రానున్నారు. వారంపది రోజుల క్రితం హైద్రాబాదులో సమావేశమైన పైవలుగురు కార్యదర్శులు రెండు రోజులు సమావేశంజరిపి చాల వరకు సమంజసకరమగు నిర్ణయానికే వచ్చారు. నలుగురు కార్యదర్శులు భాషావారీగా విడదీసిన గజిటెడ్, నాన్-గజిటెడ్ ఉద్యోగులలో మాతృభాష తెలియనటువంటి గజిటెడ్ మరియు నాన్-గజిటెడ్ ఉద్యోగుల భవితవ్యాన్ని అంటకుండా విడిచిపెట్టబడిన అనామక ఉద్యోగస్తుల పోషణభారం ఆంధ్ర-తెలంగాణా ప్రభుత్వంపై పడుతుందని ఇంతకుపూర్వమే తీర్పికలో పరిశీలించాము. అయినా ప్రభుత్వంఅడ్డానిని గమనించినట్టు లేదు. విభజించబడు ఉద్యోగులలో 60 శాతము ఆంధ్ర తెలంగాణా ప్రభుత్వంపై పడడమే గాకఉద్దూమాతృభాషగాకలవారిలో అత్యధికసంఖ్యాకులు హైద్రాబాద్ కు విడిచిపెట్టుటకు ఉద్యుక్తులుగా లేరు. హాయిద్రాబాద్ ముఖ్యమంత్రి ఈవిషయంలో కొంతజాగ్రత్త పడుతున్నట్టు వారు ఈవిభజన చేసిన ప్రకటన వలన స్పష్టమవుతుంది. ఈ విభజనసమస్యను ఉద్యోగస్తుల భావిని వారివేతనాలు, ప్రమోషనుల పరిశీలనార్థం విలీనానంతరం కొంతకాలము వరకు ఏ ప్రాంతంలో అమలులోఉన్న చట్టాలు, కార్యాలయాలు ఆప్రాంతంలోనేఉండగలవని సమంజసంగానే ప్రకటించారు. వీటన్నిటితోపాటు పై వివరించిన అనామక (మాతృభాష తెలుపని) ఉద్యోగుల పంచాయితీ విషయాన్ని జాగుచేయక పరిశీలించి ఇంతవరకే లోటుబడ్జెట్టులోను, నిరుద్యోగులతోను తికమకపడుతున్న ఆంధ్ర-తెలంగాణాపై మరిపోషణ భారాన్ని గూడ వేయగూడదని మనవిజ్ఞాపన.

విద్యాస్థాయిని సత్వరం పెంపొందించాలి

విద్యామంత్రి శ్రీ ఎక్బోటే ప్రసంగం

సికింద్రాబాద్, మే 15

విద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే యిటీవల మహబూబ్ కళాశాల ఉపాధ్యాయుల శిక్షణ పాఠశాల వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ రాష్ట్రంలోని అన్ని విధాల పాఠశాలలలోనూ విద్యాస్థాయిని హెచ్చించవలసిన అవసరతను వివరించారు.

ఇప్పటికీతగ్గిపోయిన విద్యాస్థాయిని మరింత తగ్గించే ఎట్టిప్రయత్నాన్నీ ప్రభుత్వం చేయదు. ఎవరైనా విద్యాస్థాయిని హెచ్చించడానికి ప్రయత్నిస్తే వారు దాన్ని పూర్తిగా అలవరచగలరని ఆయనన్నారు.

మహబూబ్ కళాశాల శిక్షణ పాఠశాల తదితర శిక్షణ పాఠశాలలు కళాశాలలు రాష్ట్రంలోచేసిన కృషిని ప్రశంసిస్తూ ఉపాధ్యాయులు సహకార భావంతో ముందుకు పోవుతున్నారని శ్రీ ఎక్బోటే అన్నారు. విద్యా విధానంలోని అనేకలోపాలు ఫలితంగా ఉపాధ్యాయుల విద్యా విషయంలో యిప్పుడు ఎక్కువ కృషి ప్రయత్నాలను ఆశించలేమన్నారు. "విద్యపై ఎక్కువ మొత్తాలనుఖర్చు పెట్టనుద్దేశించిన సమయంలో మన రాష్ట్రం విద్యాభివృద్ధి తథ్యం" అని శ్రీఎక్బోటే అన్నారు. డబ్బునద్వినియోగముయ్యేటట్లు విద్యలో ఉత్తమ పద్ధతుల్ని ప్రవేశపెట్టవలసి ఉంది.

తమయొక్కయు, తమ శిక్షణలో నుండే పిల్లలయొక్కయు ప్రయోజనాలను కాపాడుకునే నిమిత్తంఉపాధ్యాయులు అవిరళకృషి జరుపగలరని ఆశాభావాన్ని ఆయనవెలిబుచ్చారు.

ఇంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకోటీశ్వరన్ ఇంతవరకు జరిగిన కృషిపై నివేదికను సమర్పిస్తూ ఈ పాఠశాలలో రెండు విభాగాలుపని చేస్తున్నవని, అందొకటి తెలుగుమీడియం, రెండవది ఇంగ్లీషు మీడియంలోనూ నిర్వహింపబడుతున్నవని ఆయనన్నారు. ప్రైవేట్ పాఠశాలలనుండే ఎక్కువమంది శిక్షణులు తీసుకోబడుతున్నారని ఆయనన్నారు.

మంత్రి అంతకుముందు ఉపాధ్యాయుల ప్రదర్శనను ప్రారంభించారు.

కృత్రిమవర్ష ప్రయోగాలు

ఉదకమండలం, మే 15

మరిమడుగన్నాన్ని కురిపించే విషయమై ప్రయోగాలు చేయడానికి నలుగురు సభ్యులుగల శాస్త్రజ్ఞులు ఇంజనీర్లు ఇక్కడికి వచ్చారు. మేఘాలయేశ్వాటు జరిగితే వర్షాన్ని కురిపించడంలో వారు విజయాన్ని సాధించగలరు.

ఈప్రయోగాలకు భవానీసాగర్, హేమావతి, ఉదకమండలం సింగార్ లను ఎన్నుకొన్నారు.

పంచాయితీలకు గ్రాంటులు

రాష్ట్రాలకు ప్లానింగ్ కమీషన్ సిఫార్సు

న్యూఢిల్లీ, మే 15

గ్రామ పంచాయితీలు గ్రామీణ పునర్నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు వాటికి గ్రాంటు లిచ్చే విషయం పరిశీలించాలని ప్లానింగ్ కమీషన్ రాష్ట్రప్రభుత్వాలకు సిఫార్సు చేసినట్లు హోంశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియచేశారు.

మంజూరి అయ్యే గ్రాంటుల నిష్పత్తి భూమిపన్నులో 15 నుండి 20 శతవరకు ఉండవచ్చునని ఆయనన్నారు. పంచాయితీలు పన్నుల ద్వారాగాని, జాలంటరీ విరాళాల ద్వారాగాని అదేమొత్తాన్ని సేకరించవచ్చునని ఆయనన్నారు.

అనేక రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీల అభివృద్ధికి ద్వితీయ ప్రణాళికా కాలంలో డబ్బును కాయించినవని ఆయనన్నారు.

నేటి ముఖ్య సమస్య నిరాయుధీకరణ

సోవియట్ ప్రధాని బుల్గానిన్ వివరణ

పారిస్, మే 15

సోవియట్ ప్రధాని బుల్గానిన్ నిన్న యిక్కడ ఒక ఫ్రెంచి పత్రికా విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలో నేటి ప్రపంచ రాజకీయాలలో నిరాయుధీకరణ ముఖ్య సమస్య అని అన్నారు.

ఫ్రెంచిప్రధాని గీమోలట్, విదేశాంగమంత్రి క్రిస్టియన్ పినో అధికార పర్యటన నిమిత్తం మాస్కోకు బయలుదేరి వెళ్ళేముందు ఈ ప్రకటనను చేసిన బుల్గానిన్ ప్రస్తుతం రష్యా ఫ్రాన్సుల స్నేహ సంబంధాల అభివృద్ధిని నిరోధించే అంతర్జాతీయ సమస్య ఏదీ లేదన్నారు.

శాంతిపరిపోషణకు తగినవిధంగా కృషిచేయడమే నేటి సమస్య అని ఆయనన్నారు. రష్యా ఫ్రాన్సుల సంబంధాలు ప్రస్తుతం మెరుగుపడుతున్నవన్నారు.

ఫ్రెంచినాయకుల మాస్కో పర్యటన ఉభయ దేశాలమధ్య సుహృద్భావ వాతావరణం పెరగడానికి అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గడానికి దోహదం జరుగగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఆంధ్ర, తెలంగాణాల విలీనీకరణలో చిక్కులు

ఎన్నో ఎదురవుతాయని శ్రీరంగారెడ్డిగారి వివరణ

నెల్లూరు, మే 16

ఆంధ్ర, తెలంగాణాలు విలీనం అయినతరువాత ఉభయ ప్రాంతాల ప్రజలూ ఎన్నో చిక్కుల్ని ఎదుర్కోవలసి వస్తుందని హైదరాబాద్ రెవిన్యూమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు యిటీవల పీలేరులో ప్రకటించారు.

పీలేరు, వాయిల్పాడు తాలూకాలోని సుమారు 20 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే స్విచ్‌నొక్కుతూ శ్రీరంగారెడ్డిగారు ఆంధ్ర, తెలంగాణాల విలీనీకరణవలన ఉభయప్రాంతాల పరిశ్రమలకు ఆర్థిక పరిస్థితులు విస్తృత సౌకర్యాలు కలగవచ్చే విలీనీకరణ ప్రత్యేక విలువ విమర్శించడన్నారు. ఈఅంశం వలననే తెలంగాణ ప్రజలు, నాయకులు ప్రత్యేక రాష్ట్రవాదనను విరమించారు. ఆంధ్రదేశప్రజలు, నాయకులు తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలఫలితంగా తెలంగాణ ప్రజలలో ఆశాభావం పెంపొందినది. అదే విశాలాంధ్ర స్థాపనకు దోహదంచేస్తున్నది.

ఆంధ్రుల బాధ్యతలు

నూతనరాష్ట్రంలో పెద్ద మెజారిటీలో ఉండగల ఆంధ్ర ప్రజలపై గొప్ప బాధ్యతలున్నవని ఆయనన్నారు-మైనారిటీలోనున్న తెలంగాణ ప్రజల పరియోజనాలకు వారు పరిరక్షించాలి ఆంధ్ర నాయకులు తెలంగాణప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు జరిపి ఉదారంగా ఉభయవర్గాలూ యిచ్చిపుచ్చుకొనే వైఖరిని ప్రదర్శించాలి. తెలంగాణ ప్రజల తరపున మాట్లాడుతూ నూతనరాష్ట్రాభివృద్ధికి తెలంగాణప్రజల సంపూర్ణ సహకారాన్ని శ్రీరంగారెడ్డిగారు వాగ్దానం చేశారు. ఆంధ్రప్రజలు కూడ అదే విధంగా సహకరించి జరగకుండా అడ్డుకుంటున్నట్లుగా అయినన్నారు

ఉభయ ప్రాంతాల ప్రజలు ఐక్యత సమకూర్చు [illegible] వ్యత్యాసాన్ని పూరించడంలో కాంగ్రెసు పార్టీ ముఖ్య ఆయుధంగా పనిచేయ గలదనడంలో సందేహం లేదని, అయితే కాంగ్రెసు వాదులలో యింకనూ చీలికలున్నవని అన్నారు. అందువలన విశాలాంధ్రలో ముఖ్యంగా కాంగ్రెసు వాదుల ఐక్యతఅవసరం-ఈ ఆశయ సాధనకు ఉభయ ప్రాంతాల నాయకులూ కృషిచేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

బళ్ళారి రేంజి నిర్మాణ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఓ. తిమ్మయ్య ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామాలలో విద్యుచ్ఛక్తిని విస్తారము చేయడానికి సంకల్పించ బడుతున్న వివిధ పథకాలను వివరించారు.

పద్మభూషణ శ్రీ మూడపాటి హనుమంతరావుగారు కూడ ఈసమావేశంలో పాల్గొనగలరు.

ఈ సమావేశానికి హాజరయిన వారిలో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వి. పార్వతీశం, శ్రీ పి. రాజగోపాలనాయుడు, ఎం. ఎల్. ఏ. తదితరప్రముఖులు హాజరయినారు.

మల్లయుద్ధ శాలలు

ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు

నాగపూర్, మే 15

రాష్ట్ర ప్రభుత్వం కుస్తీ అటగాండ్రకు మల్లయుద్ధంలో ప్రావీణ్యం గడించడానికై 'స్కాలర్ షిప్పు'ల నివ్వ సంకల్పించినది.

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ ఓనదయాల్ గుప్తా అధ్యక్షతలో సమావేశమయిన కాబినెట్ ప్రతిపాదనలో ఇలాంటి మల్లయుద్ధ పోటీలను జరిపించాలని నిశ్చయించబడింది. ఈ సభలో వ్యక్తుల సమాయం కూడా లభిస్తుందని ఆశించబడింది.

భూస్వాముల సత్యాగ్రహవిరమణ

జైపూర్, మే 15

నాలుగున్నర మాసాలుగా కొనసాగుతున్న రాజస్థాన్ భూస్వాముల సత్యాగ్రహాన్ని విరమించడానికి నిన్న సాయంత్రం భూస్వామిసంఘం నిర్ణయించినది.

లేఖావళి

సవతి తల్లి చూపు

అయ్యా!

హైదరాబాదులో ఈమధ్య, రెండేళ్ళ శిక్షణ కివన డిప్లొమాన్ఫు పథకు వైద్య శిక్షణ కేంద్రి మొకటి స్థాపింపబడినదనియు, 125 విద్యార్థులనప్పుడే చేర్చుకొనరనియు, ఈ కేంద్రమునకు హైదరాబాదు ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం జరిపారనియు చిన హైదరాబాదు ప్రజలు హర్షిస్తున్నారు. పథకు వైద్యుల కొరతను తీర్చుటకుగాను ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న పథకు వైద్య శిక్షణా కేంద్రాలలో ఇది ఒకటి. రెటర్నరీ మరియు పథకు పోషణ కార్యక్రమాల క్రింద రానున్న అభివృద్ధి ప్రణాళికల అవసరాలను తీర్చుటకుగాను ఈ కార్యక్రమం ప్రారంభింపబడినదట.

కాని రాష్ట్రంలోగల వైద్యాధికారులైన డాక్టర్లమధ్య నిరాశను తీర్చుటకుగాను హైదరాబాదు ప్రభుత్వం పైవిధముగా ఎట్టి చర్యలు చేయలేదు. అభిరుచి పథకులుల్లోపే అన్యాయమై పోయిందా మనుముల గతి? గ్రామీణ మరియు పట్టణాల ప్రజల సంక్షేమము దేశక్షేమము మధ్యలో నుండుకొని ప్రభుత్వం, అధికారులూ డాక్టర్లను తయారుచేయడంలో కాంగ్రెసు పార్టీ ముఖ్య ఆయుధంగా పనిచేయ గలదనడంలో సందేహం లేదని, అయితే కాంగ్రెసు వాదులలో యింకనూ చీలికలున్న పని అన్నారు. అందువలన విశాలాంధ్రలో ముఖ్యంగా కాంగ్రెసు వాదుల ఐక్యతఅవసరం-ఈ ఆశయ సాధనకు ఉభయ ప్రాంతాల నాయకులూ కృషిచేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో, గ్రామీణ ప్రజలకు సకాల సహాయము ఒనర్చుటకు వీలుగా అనేక లైసెన్సు యేట్ డాక్టర్లను తయారుచేసేందుకు పూనుకుంటున్న పల్మిట్కార్ మెడికల్ స్కూలు స్థాపకులను మనము అభినందించక తప్పదు.

దేశంలో బ్రహ్మాండమైన మార్పులు జరుగుతున్నాయి. పాత విధానాలు అడుగిడిపోయి కొత్త పద్ధతులు వైపొస్తున్నాయి. ఇట్టి సమయంలో ప్రభుత్వం ఈ జాతీయ సమస్యను యథార్థదృష్టితో అతి జాగరూకతతో గమనించవలసి ఉంటుంది.

హైదరాబాదు ప్రభుత్వం పైనం స్థను తక్షణమే మార్చి చిత్త ప్రోత్సాహము మరియు ఆర్థిక సహాయము చేస్తుందని ఆశించబడుతున్నది.

ఇట్లు
డా॥ ఎస్. కె. జట్కార్
526 చిక్కడపల్లి
హైద్రాబాదు, దక్కన్.

కర్నాటక పి. సి. సి. నుండి స్వామీజీకి ఆహ్వానం

హైద్రాబాద్, మే 14

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థను మే 15 వ తేదీనహుబ్లీలో జరిగే బొంబాయికర్నాటకప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో పాల్గొనవలసిందిగా కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ఆహ్వానించారు.

స్వామీజీ ఆ ఆహ్వానానికి జవాబిస్తూ తాను ఢిల్లీ వెళ్ళవలసి ఉన్నందున ఆసమావేశంలో పాల్గొనలేనని, అయితే నూతన కర్నాటక రాష్ట్రానికి ఒకే ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉండాలని తాను అభిప్రాయ పడుతున్నానని తెలియజేశారు.

నూతన ఆయుర్వేద అల్లోపతి చింతామణి

సుమారు 1100 పుటలు అందమైన క్యాలికోబైండ్
వెల 9-0-0
[పోస్టేజి అదనము]
గ్రంథకర్త. ప్రొఫెసర్ యస్. జైసింగ్ గారు

సైగ ధమున ఆయుర్వేద సహిత అల్లోపతి రోగ పరీక్ష, చికిత్సయును, అరణ్యదుపదివిధిచేతిలోపెట్టినట్లు వివరింపబడియున్నవి. (1) రోగకారణము. (2) ముఖ్యలక్షణములు. (3) చికిత్స - ఉపచారములు. (4) పథ్యాపథ్యములు మరియు స్టెతస్కోపు పరీక్ష, మూత్ర పరీక్ష మరి పరీక్ష, రక్తపరీక్ష సాధారణ పరిమితిపట్టిక, ఇట్లే మీ కవసరమైన వివరించు పట్టికలు పరీక్షలు తూకములు కొలతలు "అనాటమి" పరిభాషా పదార్థములు యెన్నో నికలవు. ఒక్క మూత్రపరీక్షయందే, దానియొక్క "శారతమ్య గరిమ" పరిమాణము. మూత్రికకణవివరము, వాసన, గసి పరీక్ష మొదలైనవేగాక మూత్రమును రసాయనికముగా పరీక్షించుట, మూత్ర ప్రతిక్రియ, అల్బుమిను పరీక్ష, పంచదార పరీక్ష (షుగర్ పరీక్ష) మూత్రమున పైత్యరసమును పరీక్షించుట మొదలైన 15 విధములు వివరింపబడి యున్నవి. ఇట్టివో యితర పరీక్షలు వివరములు యీ గ్రంథము నందెన్నగలవో మీరు తెలిసికొనగలరు. ఈ గ్రంథమునందు 1500 రోగములకు అధికముగా బాటీబాటి ఉపరోగ లక్షణములతో అద్భుతముగా వివరింపబడియున్న విషయములు న్యాయముగా మీరు చూచినను నేగాని వ్రాయనలవిగాదు. ఈ గ్రంథము వైద్యులకు, డాక్టర్లకేగాక చివరకు తెలుగు దక్కగా చదువగల ప్రతివారికిని యెంతయో ఉపయోగపడుచు ధన ప్రాణములను రక్షింపగలదు.

కొండా వీరయ్య అండు సన్సు,
బుక్సెల్లర్సు, సికింద్రాబాదు-ద.
ఫోన్ నం. 6641.

వివాహాలు మొదలైన శుభ కార్యములకొరకు రంగురంగుల నూతన వస్త్రాలను కొని ఆనందించండి

బనారస్, కాంజీవరం, కంచి, పెద్దాపురం- క్రేప్, జార్జెట్ చీరెలు, కన్నులు మరియు గుంటూరు, గద్వాల, పెంకటగిరి, సేలం, మధుర, కోయంబత్తూరు, ఇత్యాది గ్రామాదుల చీరెలు, మిల్లు, బిన్ని, పులస్, కోటింగ్ షర్టింగ్‌ల రకాలు.

నరసమైన ధరలపై విక్రయించబడును. దయచేసి ఒకసారి సందర్శించ ప్రార్థన.

ఇట్లు
నీలకంఠ్ నరసింలు
భట్టల వర్తకులు, కోఠివద్ద, సుల్తాన్ బజార్.
A. A

వర్తకులకూ, మిల్లు యజమానులకూ

సువర్ణ అవకాశము

అరటన్ను వరకూ తూయగల సెకండు హ్యాండ్ ఎవరీ వేయింగ్ మెషిన్, బాట్లతో సహా చక్కగా పనియిచ్చుచున్నది. ముఖాముఖి ధర విచారించుకొనవచ్చును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

రచయితలకు సూచన

వార్తలు పంపువారు "సంపాదకులు గోలకొండ పత్రిక" అనివ్రాయక కార్యాలయోద్యోగుల పేరో పంపుచుండుట చాలదినములనుండి గమనించుచున్నాము. ముందునుండి సంపాదకులు గోలకొండ పత్రిక అను చిరునామాకు మాత్రము వార్తలు పంపగలరు. కార్యాలయ వ్యక్తులపేర పంపవలదని కోరుచున్నాము. ఆఫీసుకు సంబంధించిన వ్యవహారములకు ఉత్తర ప్రత్యుత్తరములు మేనేజరు పేర జరుపగలరు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

అమ్మకమునకు

సెకండుహ్యాండు ఇంగ్లీషు కేసులు కొలది సంఖ్యయే మిగిలి యున్నది. సెట్టు (రెండు పీసులు) రు. 5-5-0 కల్దారు మాత్రమే.

మేనేజరు
గోలకొండ పత్రిక.

భూగర్భ శాస్త్రంలో శిక్షణ సౌకర్యాలు

న్యూఢిల్లీ, మే 15

ద్వితీయ పంచవర్షప్రణాళికలో అవసరమయ్యే భూగర్భ శాస్త్రజ్ఞులను గనుల ఇంజినీర్‌లను తర్ఫీదు చేయగలందులకై ధన్బాద్‌లోని గనులు, అప్లయిడ్ జియాలజీ కాలేజీలలో ఇదివరకు వలె 55 మంది విద్యార్థులను కాక ఇకనుంచి 110 మంది విద్యార్థులను చేర్చుకోవాలని 1957 జులై నుంచి పెట్రోలియమ్ జియాలజీ, అప్లయిడ్ జియోఫిజిక్స్ తరగతులను కూడా ఏర్పాటుచేయాలని గనులు, ఖనిజాలకు సంబంధించిన విద్యా సంస్థలు తదితరసంస్థల ప్రతినిధులనమావేశంలో నిన్న యిక్కడ నిర్ణయించేయబడింది. ఈసమావేశానికి సమాచార సంచాలకుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ భారతదేశంలోని గనులు, ఖనిజాలకు సంబంధించిన సంస్థలయొక్క ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

భారతదేశంయొక్క ఖనిజ సంపదను అభివృద్ధిచేయడానికిగాను ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం వైజ్ఞానిక శాస్త్రజ్ఞులను, గనుల ఇంజినీర్లను, భూగర్భ శాస్త్రజ్ఞులను శిక్షణమే తయారు చేయాలని శ్రీ మాలవీయ ఉద్బోధించారు.

మంత్రి మాలవీయ యింకా యిలా అన్నారు: "ఇటీవల భారతదేశానికి వచ్చిన సాంకేతిక ప్రవీణులు భారత దేశంలోని ఇంజినీర్ల యొక్క శాస్త్రవేత్తలయొక్క శక్తి సామర్థ్యాలను ప్రశంసించారు. సాంకేతిక శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందినవారిని ప్రభుత్వ ప్రాజెక్టులకు నియమించాలి. భారత దేశంలోని సాంకేతిక శాస్త్రజ్ఞులకు కార్యశీలత నవ్పగించాలి."

ఇండియా నత్వర పారిశ్రామికాభివృద్ధి

సాంకేతిక శిక్షణ పెంపొందించాలని మాలవియా వివరణ

న్యూఢిల్లీ, మే 15

"భారత దేశానికి అత్యవసరమైన భూగర్భ శాస్త్రజ్ఞులను, గనుల ఇంజినీర్లను తక్షణమే తయారుచేయవలసిన అవసరంవుంది. మనం నడివడిగా అభ్యుదయాన్ని సాధించడంకోసం ప్రయత్నించేస్తున్నందున విదేశ సహాయం వచ్చేదాకా ఆగడానికి వీలులేదు అని కేంద్రసమాచార సంచాలకుల శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ భారతదేశంలోని గనులు, ఖనిజాలకు సంబంధించిన సంస్థలయొక్క ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

భారతదేశంయొక్క ఖనిజ సంపదను అభివృద్ధిచేయడానికిగాను ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం వైజ్ఞానిక శాస్త్రజ్ఞులను, గనుల ఇంజినీర్లను, భూగర్భ శాస్త్రజ్ఞులను తక్షణమే తయారు చేయాలని శ్రీ మాలవీయ ఉద్బోధించారు.

మంత్రి మాలవీయ యింకా యిలా అన్నారు: "ఇటీవల భారతదేశానికి వచ్చిన సాంకేతిక ప్రవీణులు భారత దేశంలోని ఇంజినీర్ల యొక్క శాస్త్రవేత్తలయొక్క శక్తి సామర్థ్యాలను ప్రశంసించారు. సాంకేతిక శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందినవారిని ప్రభుత్వ ప్రాజెక్టులకు నియమించాలి. భారత దేశంలోని సాంకేతిక శాస్త్రజ్ఞులకు కార్యశీలత నవ్పగించాలి."

ఖిల్లా గోలకొండలో దొంగల ముఠా

రాగి శాసనావతరణ సన్నాహం

హైదరాబాద్, మే 14

ఇండియన్ ఆర్మీ మాజీ సుబేదారు, శ్రీ హుకుమ్‌సింగ్‌తోనహా మరి నలుగురిని నేడు ప్రొద్దున ఇన్స్పెక్టర్ శ్రీ చందన్‌సింగ్ అరెస్టు చేశాడు. శ్రీ హుకుమ్‌సింగ్ అతని అనుయాయులు రూ॥ 2000 విలువ చేయు చారిత్రక శాసనాన్ని గోలకొండ కోటనుండి దొంగిలిస్తున్న సమయంలో ఇన్స్పెక్టర్ అరెస్టు చేశారు.

దొంగల ముఠా కడుబ్ మహిళా కాలానికి సంబంధించిన రాగి శాసనాన్ని దొంగిలించడానికి రాత్రి కోటలో సమావేశమైంది. శాసనాన్ని మోసుకుపోవడానికి ఒక బండికూడ తెచ్చారు. కొంత ఇనుప సామగ్రి తీసుకుపోయి, ఆదొంగల ముఠా శాసనాన్ని వదలగొట్టి ఒక భాగాన్ని బండిలో వేసుకొనిపోవుచుండే సమయంలో ఇన్స్పెక్టరు కొందరు కానిస్టేబిళ్ళ సహాయంతో దొంగలను పరికరాలతోనహా అరెస్టు చేశారు.

శాసనపు మొదటి భాగాన్ని అమ్మినాక రెండవ భాగాన్ని తీసుకుపోదామని దొంగలముఠా ఆలోచించిందట, ఇంకా పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

నలహాసంఘం కొత్త సభ్యుడు

హైదరాబాద్, మే 15

1950 వ సం.పు త్రికాంతిక్ డిటెన్షన్ చట్టంక్రింద ఏర్పాటు చేయబడిన నలహాసంఘంలో సభ్యుడుగా శ్రీ ఎస్. కొమురయ్య బి.ఎ. ఎల్.ఎల్.బి., హెచ్.సి.ఎస్. స్థానానికి సివిల్‌కోర్టు ప్రధాన న్యాయాధికారి శ్రీ బల్వంతరావు ఘాటే, బి.ఏ ఎల్.ఎల్.బి.ని నియమిస్తూ రాజప్రముఖ్ ఉత్తర్వులిచ్చారు. ఈ ప్రకటన అధికార జరీదాలో ప్రకటించబడిన తేదీ లగాయతు ఈ నియామకం అమల్లోకి వస్తుంది.

రైలుక్రింద బండిపడగా ముగ్గురి మరణం

ఆగ్రా, మే 14

ఒక వివాహబృందాన్ని గొనిపోతున్న ఎడ్లబండిపైనుండి రైలుపోయిన కారణంగా యిక్కడకు 25 మైళ్ళ దూరంలోగల పిలాహ్ బాద్ వద్ద ముగ్గురు చనిపోవడం 11 గురు గాయపడటం జరిగింది. ఒక ఎద్దు కూడ చనిపోయింది. బండి ముక్కలైనది.

ఇటలీ ప్రభుత్వ విద్యార్థి వేతనాలు

న్యూఢిల్లీ, మే 15

ఇటలీ ప్రభుత్వం పట్టభద్ర పరీక్షలో ఉత్తీర్ణులైన ముగ్గురు భారతీయ విద్యార్థులకు 1956-57 లో ఉచిత విద్యార్థి వేతనాలు ఇవ్వడానికిగాను ఇచ్చియించింది. కళలు, విజ్ఞానం, ఇంజినీరింగు, సాంకేతికశాస్త్రం, వ్యవసాయం, విద్య, లలితకళలలో పట్టభద్రులైపై చదువుకోనంగాని, పరిశోధనకోసంగాని, ప్రత్యేకనైపుణ్య సంపాదనకోసంగాని ఇటలీకెళ్ళ దలచుకొన్న విద్యార్థులు విద్యార్థి వేతనాలకోసం దరఖాస్తులుపెట్టుకోవచ్చును. ఈపథకం ప్రకారం విద్యార్థులకు జీతాలుండవు. సుమారు 300 రూ. విద్యార్థి వేతనం యిస్తారు. ఇండియా నుంచి ఇటలీకి రెండవతరగతి నౌకా ప్రయాణానికి అయ్యేఖర్చును, ఇండియాప్రభుత్వం భరిస్తుంది.

అభ్యర్థులు మాస్టరుపట్ట పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైఉండాలి. కళలు, విజ్ఞానం, వ్యవసాయము లేదా విద్యా శాస్త్రంలో బాచిలర్ పట్టపరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై మాస్టరు పట్టపరీక్షలో ద్వితీయ శ్రేణిలో కృతార్థులై ఉండాలి, లేదా ఇంజినీరింగులోగాని, సాంకేతిక శాస్త్రంలోగాని బాచిలర్ పట్ట పరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైఉండాలి, లేదా లలితకళలో డిప్లొమాగాని పుచ్చుకొని ఉండాలి. ఇటలీ భాషా పరిచయం ఉండాలి. సాంకేతిక విద్యలో ప్రావీణ్యం సంపాదించుకోదలచేవారు ఆచరణరీత్యా 3 వర్షాలు అనుభవం సంపాదించినవారై ఉండాలి.

దరఖాస్తులు కావలసినవారు విద్యాశాఖ, విద్యార్థి వేతనాలవిభాగం (ఎస్-1 సెక్షను), న్యూఢిల్లీ అనే చిరునామాకు వ్రాయాలి దరఖాస్తులు జూన్ 15 వ తేదీలోగా మంత్రిత్వ శాఖకు అందాలి.

అంతర్జాతీయ బాలుర శిబిరం

హైదరాబాద్, మే 15

యుద్ధంలో తల్లిదండ్రులనుకోల్పోయిన బాలురు మరియు వృద్ధసైనికుల బాలురకొరకు 1956 జూలై 20 మరియు ఆగస్టు 18 వ తేదీలమధ్య రెండు అంతర్జాతీయ శిబిరాలు, ఒకటి యుగోస్లేవియాలోని సెల్సులోనూ, రెండవది ఫ్రాన్సులోని సాయిస్లీలోని మూర్-ఓయిస్‌లోను ఒక్కొక్కటి నెలరోజులపాటు నిర్వహింపబడగలవు. ఈ శిబిరాలు వరల్డు లేటరన్స్ ఫెడరేషన్ అను మాజీసైనికుల సమితులయొక్క అంతర్జాతీయ సంఘంయొక్క ఆధ్వర్యంక్రింద నిర్వహింపబడుతున్నాయి. దాదాపు 30 దేశాల బాలురు వీనిలో పాల్గొనగలరనిభావిస్తింపబడుతున్నది. ఒక్కొక్క శిబిరంలో రెండుస్థానాల చొప్పున భారత దేశానికి నాలుగు స్థానాలు కేటాయింపబడినవి.

వీనిలో పాల్గొనే బాలురు 13 మరియు 17 సంవత్సరాలకు మధ్య ఉండవలెను. శిబిర నిర్వహణకు అయ్యే మొత్తం ఖర్చులను వాటిని జరిపిస్తున్న దేశాలే భరిస్తాయి. కాని ఈ శిబిరాలలో పాల్గొనుటకు ఎన్నుకొనబడిన బాలుర తల్లిదండ్రులే ప్రయాణపు ఖర్చులను చెల్లించవలసి వుంటుంది. అభిలాషవున్న తల్లిదండ్రులు, కొత్తఢిల్లీ రక్షణ మంత్రిత్వ శాఖకుచెందిన భారత సైనిక, నావిక వైమానిక బోర్డులతో వెంటనే సంప్రదించవచ్చును.

కేంద్ర ఎగుమతి దిగుమతుల చీఫ్ కంట్రోలర్

హైదరాబాద్, మే 14

కేంద్ర ప్రభుత్వ ఎగుమతి దిగుమతుల డిప్యూటీ చీఫ్ కంట్రోలరు శ్రీ ఇ. సి. శంకర్ మే 16వ తేదీన హైదరాబాదుకు రాగలరు.

హైదరాబాదు (దక్కను) ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు పరిశ్రమల ప్రతినిధులు డిప్యూటీ చీఫ్ కంట్రోలరును ఎగుమతి దిగుమతుల వ్యాపారములగురించి అతనితో చర్చించుటకు కలియగలరు.

ఛాంబరుయొక్క పరోక్ష వ్యక్తి వ్యాపారస్తులు వర్తక విషయములో ఎవరి కష్టానుభవములున్నవో ఛాంబరుయొక్క గౌరవ కార్యదర్శిని సంప్రదించిన డిప్యూటీ చీఫ్ కంట్రోలరుతో ఇంటర్వ్యూలు ఏర్పాటు జరుగునని చెప్పిరి.

సెంట్రల్ రైల్వే రైల్వే దస్తావేజులు పోవుట

ఈక్రింద చెప్పబడిన దస్తావేజులు వాటి ఎదుట తెలుపబడిన స్టేషనుల వద్ద పోయినవనిగాని లేక కనుబడుట లేదని గాని తెలిసినది. గనుక ప్రజలకు ఇట్టివి ఏవైనను దొరికినయెడల వాటిని వారు ఉపయోగించకూడదని హెచ్చరిక.

(1) వాడిబందర్ (ఎ) లోకల్ "టుపె" రైల్వే రసీదు, రికార్డు మరియు రైల్వేరసీదు ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 11551, ఇన్వాయిస్ అండ్ రైల్వేరసీదు ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 37000; (బి) ఫారిన్ "టుపె" రైల్వేరసీద్, ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 053783; (సి) ఫారిన్ పెయిడ్ రైల్వే రసీదు, అన్ని ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 12099, 13000; (డి) ఫారిన్ "టుపె" పార్సిల్ పేబిల్ బుక్ నం. 8765, అన్ని ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 21; (ఇ) లోకల్ "టుపె" రైల్వే రసీదు ఇన్వాయిస్ అండ్ రైల్వే రసీదు ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 53600; (ఎఫ్) ఫారిన్ "టుపె" రైల్వేరసీదు, ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 042518; (జి) ఫారిన్ "పెయిడ్" రైల్వేరసీదు అన్ని ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 14000 & 13190; అండ్ ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 13424. (2) ఎలిచ్‌పూర్- సుర్రపు క్యాకేజ్ అండ్ బుక్క టికెట్ (లోకల్) నం. 869, ఓనర్సుఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 50. (3) కాలిసింద్- లోకల్ లగ్గేజ్ టికెట్ నం. 4431, ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 16 (ట్రిప్లికేట్) (4) టాడ్‌పూర్- (ఎ) లోకల్ ఎక్సెస్‌ఫేర్ రసీదు బుక్ నం. 4723, అకౌంట్సు అండ్ రసీదు ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 4723/47; (బి) స్పెషల్ టికెట్‌ఫర్ రిజర్వుడ్ ఎకామొడేషన్ (విదేశాంగపు) బుక్ నం. 328, ఓనర్సు ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 28, 32, 38 & 45; (సి) స్పెషల్ టికెట్ ఫర్ రిజర్వుడ్ ఎకామొడేషన్ (లోకల్) బుక్ నం. 1223, ఓనర్సు ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 25, 30, 34, 40 & 44; (5) ముదన్ మహల్- ఫ్లాంక్ లగ్గేజ్ టికెట్ బుక్ నం. 6361, ఆల్ ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 14, 21, 61, & 74; (6) బద్నెరా- ఫారిన్ "పెయిడ్" పార్సిల్ పేబిల్ బుక్ నం. 1514, పూర్తి పుస్తకము (7) కల్యాణ్- (ఎ) ఫారిన్ "టుపె" పార్సిల్ పేబిల్ బుక్ నం. 9603, రసీదు ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 100; (బి) ఫారిన్ లగ్గేజ్ టికెట్ బుక్ నం. 7439, రసీదు ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 71. (8) జానిక్ రోడ్- ఫారిన్ లగ్గేజ్ టికెట్ బుక్ నం. 6968; గార్డ్స్ ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 10 అండ్ రసీద్ ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 11. (9) భూస్వాల్- లోకల్ "టుపె" పార్సిల్ పేబిల్ బుక్ నం. 1264, అన్ని ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 61. (10) జబల్‌పూర్- ఫారిన్ ఎక్సెస్‌ఫేర్ రసీద్ బుక్ నం. 1587, ఉపయోగించబడిన ఫాయిల్ ఆఫ్ ఫోలియో నం. 1 నుండి 21 వరకు మరియు ఉపయోగించబడనటువంటి ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 22 నుండి 25 వరకు. (11) యేవత్- ఫారిన్ ఇన్వాయిస్ "టుపె" బుక్ నం. 8817, అన్ని ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నం. 100.

నేటిరాత్రి నేటిరాత్రి
4 వ సంయుక్త వారం
రాజశ్రీ పిక్చర్స్ వారి
'జయం మనదే'
(తెలుగు)

డా॥ యస్.టి. రామారావు, అంజలిదేవి, రేలంగి, జానకి.

సాగర్ రాజేశ్వర్ చౌదరి
హైదరాబాదు. సికిందరాబాదు వరంగల్.
త్వరలో పిక్చర్ ప్యాలెస్ నిజామాబాదు.
(Cima) రాజశ్రీ రిలీజ్.

12 వ మహత్తర వారము
నరసు స్టూడియోస్ వారి
భలేరాముడు
(తెలుగు)

తారలు:- నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, సి.ఎస్.ఆర్.

ప్యారడైజ్ రీగల్
సికింద్రాబాద్. హైదరాబాద్
6 వ వారం
మార్కండేయ వరంగల్
Cima రాజశ్రీ రిలీజ్.

6 వ సంయుక్త వారం
జ్యూపిటర్ పిక్చర్స్ వారి
'నయా ఆద్మీ'
(హిందీ)

తారలు, అంజలీదేవి, యన్. టి. రామారావు, జమున, గోప్, అన్వర్ హుస్సేన్.

దర్శకత్వం:- సి. పి. డిక్సిట్
నిర్మాతలు:- యం. సోమసుందరం.

రాయల్ కృష్ణ మనోహర్
హైద్రాబాద్. హైద్రాబాద్. సికింద్రాబాద్.
(Cima) రాజశ్రీ పిక్చర్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి
పుష్ప పిక్చర్స్ సమర్పించు,
'ఇన్‌స్పెక్టర్'
(వయోవృద్ధులకు మాత్రమే.)

తా॥ అశోక్‌కుమార్, గీతాబాలి, ప్రాణ్, కె. యన్. సింగ్, మారుతి.
నేడు 6-30, 9-30 గంటలకు.

దిల్‌షాద్ & లిబర్టి
హైద్రాబాద్. హైద్రాబాద్.
(Famous) (శ్యామ్‌సుందర్ పిక్చర్ విడుదల)

నేటి రాత్రి నేటి రాత్రి

హోమివాడియ వారి
(పంచరంగులలో)

హాతిమ్ తాయి గేవకలర్‌లో

తా॥ షకీల్, జైరాజ్, కృష్ణకుమారి, త్రిపాతి.
దర్శకత్వం: హోమివాడియ.
ఓ కే ప్రాయ్ యము:
ప్యాలెస్ కమల్ మినర్వా
హైదరాబాద్. హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు:- 6-30; 9-30 గం॥
(Trupix) సినీ కార్పొరేషన్ రిలీజ్.

వాణిజ్యవ్యాపారములు

గుబ్బా బుచ్చయ్యగారి
శెంకటేశం కమీషన్ ఏజంట్
టెలిఫోన్ నం. 4941
(గల్దారు రేట్లు)
హైదరాబాద్ 15 5-1956
120 శేర్ల వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం కొ॥	45-0-0	47-0-0
దొడ్డుబియ్యం పా॥		50-0-0
సంబర్లు కొ॥	47-0-0	48-0-0
సంబర్లు పా॥	52-0-0	53-0-0
సాంబర్లు కొ॥	52-0-0	58-0-0
సాంబర్లు పా॥	60-0-0	65-0-0
నూకలు	33-0-0	37-0-0
వరంగల్ సాం॥ కొ॥	57-0-0	60-0-0
వరంగల్ సాం॥ పా॥	68-0-0	70-0-0
కందులు పెద్దవి	43-0-0	46-0-0
కందులు చిన్నవి	39-9-0	41-0-0
మినుములు	59-0-0	62-8-0
లంకలు	32-0-0	32--80
సెనగలు	37-0-0	3,--00
బెల్లం	29-0-0	3430-0
కెల్లకొన్నలు	40-0-0	45-0-0
పచ్చకొన్నలు	33-0-0	34-0-0
మిరపకాయలు	190-0-0	235-0-0
కొడ్డుమిర్చి	190-0-0	150-0-0
పసుపు	100-0-0	108-0-0
పెనభ్బు	39-0-0	41-0-0
ఉల్లిగడ్డ కొత్తది	9-0-0	10-8-0
బింతపండు కొ॥	43-0-0	49-0-0
కుసుములు	43-0-0	44-8-0
నెల్లనువ్వులు	100-0-0	115-0-0
ఇలాతివలుకు		59-8-0
బోధన శక్కరి (నం॥ 1 కి)		89-8-0
ఆముదాలు		59-2-0
పెద్దకందిపప్పు	53-0-0	54-0-0
చిన్నకందిపప్పు	47-0-0	52-0-0
శనగపప్పు	44-0-0	45-0-0
పెసరపప్పు	63-0-0	66-0-0
మినుపపప్పు	82-0-0	85-0-0
లంకపిండి		42-8-0
ధనియాలు	67-8-0	71-40-
ఆవాలు		91-14-0
పులవలు	22-0-0	22-8-0

12 శేర్ల మణుము

అల్లం	8-0-0	9-0-0
యిల్లిగడ్డ	4-0-0	7-8-0
వల్కు-నూనె		16-4-0
ఆలుగడ్డ		4-8-0

40 శేర్ల మణుము

పొయి	105-0-0	120-0-

సంక్షిప్త వార్తలు

హిందీ పరీక్షా కేంద్రములు

హైదరాబాద్, మే 15

హైదరాబాదు హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మ యిలా వ్రాస్తున్నారు:

1956 ఆగస్టు మాసములో జరుగబోవు దక్షిణ భారత హిందీప్రచార సభవారి ప్రారంభిక పరీక్షా (ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష) లకు హైదరాబాదు స్టేటులో పరీక్షా కేంద్రమును నెలకొల్ప గోరేవారు- 22-5-1956 లోగా కార్యదర్శి, హైదరాబాదు హిందీప్రచార సంఘం, 327, రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదు అనే చిరునామాకు దరఖాస్తులు పంపవలయును- ఆ తర్వాత చేరే దరఖాస్తులు, అంగీకరింపబడవు. దరఖాస్తు ఫారములు హిందీ ప్రచార సంఘ కార్యాలయము నుండి పొందవచ్చును-

టికెట్లులేని ప్రయాణీకులు

బొంబాయి, మే 15

1956 ఏప్రిల్ మాసంలో ఇండియన్ రైల్వేలకటంలోని వివిధ విభాగాలక్రింద సెంట్రల్ రైల్వే 2,000 మందిని ప్రాసిక్యూట్ చేసినదని ఇందులో 859 మంది నియమాలను అతిక్రమించినందుకు, 798 మందిని టికెట్లులేకుండా ప్రయాణం చేసినందుకు శిక్షకు గురిచేశారు-

విడిపోయినందుకు భార్యహత్య

కనుగపార్క్, మే 15

తనను విడిచిపెట్టి పోయినదనే కారణంగా రెగిస్టార్డ్ అనే ఎయిర్ ఫ్రాన్సు కార్మికుడుతన భార్య జీన్ కాల్చికపిచేశాడు. ఆమెస్నేహితురాలు మిసెస్ జెన్నీకూడా గాయపడింది-

తరువాత అతడు తనను తాను కాల్చుకొన్నాడు.

కాంగ్రెసు అభ్యర్థుల విజయం

సాల్వంచ, మే 10

సాల్వంచ తాలూకా జాలూరు పాడు గ్రామపంచాయితీ కమిటీ నూతన ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు 4 గురు నామినేషన్ పత్రములు దాఖలుచేసిరి. వీరి కి ఎవరూ పోటీ చేయలేదు. శ్రీ పెండ్యాల అనంతరామయ్య, శ్రీ పెండ్యాల కృష్ణమూర్తి, శ్రీ ముత్తవరపు లక్ష్మయ్య, శ్రీ ముంది గొండ వెంకటప్పయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికైరి. ఈ పంచాయితీ కమిటీకి ప్రభుత్వం యింకా యిరువురిని నామినేటు చేయవలసి యున్నది.

పెద్దపల్లి కార్మికుల సమ్మె వాయిదా

పెద్దపల్లి, మే 11

23-ఏప్రిల్ నుండి 7 మే వరకు పెద్దపల్లి కార్మికులు సమ్మెచేసినారు. 15 రోజులు సమ్మెజేసిన తర్వాత కన్సిలేషన్ ఆఫీసరుగారి మాటపై సమ్మె వాయిదా వేయబడినది.

నీలగిరిలలో మద్యనిషేధం సడలింపు

ఉదకమండలం, మే 15

నీలగిరిలలో యాత్రికుల సౌకర్యార్థం మద్యనిషేధాన్ని సడలింపడానికి మద్రాసుమంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినది.

విదేశీ మరియు భారతీయ సందర్శకులకు కూడ వర్షిల్ల రూపంలో ఈ సడలింపువర్తిస్తుంది.

ప్రకటన కర్తల నూతన సంఘం

బొంబాయి, మే 15

ప్రకటనకర్తలు, ప్రకటన సంస్థల అధినేతలు మే 11వ తేదీన నూతనంగా ఏర్పడిన ప్రకటన కర్తల సంఘనూ వేశంలో పాల్గొన్నారు.

ఈ సంస్థ పాత సంస్థలవలెగాక వయస్సు అనుభవం అడ్వర్టయిజింగ్‌లోని అర్హతలనుబట్టి నూతన వ్యక్తుల్ని తీసుకోవాలని ఈ సంస్థ తలపోస్తున్నది. అందరికీ తగిన సమాచారాన్ని అందజేయడానికి కూడ ఈ సంస్థ పనిచేస్తుంది.

అణు యంత్రాగారంలో ప్రేలుడు

ఓక్‌రిడ్జి, మే 15

ఓక్‌రిడ్జి అణుశక్తి యంత్రాగారంలో ప్రేలుడు ప్రమాదం సంభవించగా ముగ్గురికి గాయాలు తగిలినవి.

రూ. 32,000 ధనాపహరణ

జిల్లా కోర్టులో విచారణ

మహబూబ్‌నగరం, మే 15

మహబూబ్‌నగరం జిల్లాకు చెందిన పదముగ్గురు కమ్యూనిస్టులను దొంగతనపు నేరారోపణపై జిల్లా మున్సిఫ్ కోర్టులో విచారణ జరుపుచున్నారు. కొండలపల్లి గ్రామవాస్తవ్యులగు శ్రీ బుల్లిశాంతి లింగయ్య ఇంట రూ. 32,000 విలువచేయు ఆభరణాలు, ధనము పైన వివరించిన వ్యక్తులే అపహరించారని అనుమానింపబడుతుంది. ఇంకా ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు.

ఫిర్యాదు ననుసరించి పరారీ అయిన ఇద్దరితోసహా ముద్దాయిలందరు 1956 మార్చి మొదటి తేదీ రాత్రి శ్రీ లింగయ్య ఇంటిలోదూరినారు. ఆ నాడు ఇంటి స్త్రీ లందరు నాటకం చూడడానికి వెళ్ళారు. కేవలం ఐదుగురు పురుషులు ఇంట ఉండిరి. ఇంటిలో చొరబడినవారు వారిని బాది కాళ్ళుచేతులు ఇప్పుని అడిగినారు. అన్ని అల్మారీలవి లేనందున కొన్ని అల్మారీలను బ్రద్దలు చేసి రూ. 32,000 విలువగల ఆభరణాలను అపహరించారు. ముద్దాయిల వద్ద కెండు టార్చిలైట్లు ఉండెను. అవిగాక నాలుగు కండీళ్ళను వెలిగించి సామానును దొంగలించుకుపోయారు- ముద్దాయిలు వెళ్ళిపోతూ ఇంటివాళ్ళను బయటికి రాగూడదనియు కేకలు వేయగూడదనియూ బెదిరిస్తూ పోయారు- ఇంకా పోలీసు దర్యాప్తు జరుగుతున్నది-

దోపిడీ దొంగల కాల్పులు

ఒక స్త్రీతో సహా ఐదుగురి మరణం

అజ్మీర్, మే 15

ఇక్కడకు 75 మైళ్ళదూరములో దోపిడీదొంగలు ఇష్టమైనట్లు కాల్పులు సాగింపగా ఐదుగురు పురుషులు ఒక స్త్రీ చనిపోవడం, ముగ్గురు పురుషులు గాయపడడం జరిగినది.

ఒక వివాహానందర్భంలో తోడర్ గ్రామంనుండి దుడాలియా దేవాలయానికి బయలుదేరిన కొందరు స్త్రీలను దోపిడిదొంగలు నిలిపివేసి 10 వేల రూపాయల విలువయిన ఆభరణాలను అపహరించారనితెలుస్తున్నది.

ఆ స్త్రీలవెనుక వస్తున్న పురుషులు ఒక దోపిడీ దొంగను పట్టుకొన్నారు. మరో దోపిడీ దొంగ దీనికి రెచ్చిపోయి కాల్పులు సాగింపగా ఐదుగురు పురుషులు కాంటనే చనిపోయారు. ఒక స్త్రీ అనుపత్రికి వెళుతూ చనిపోయింది. గాయపడినముగ్గురు పురుషులు అనుపత్రిలో చేర్చబడినారు. అందు ఇరువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

ఈ సంఘటన అనంతరం దోపిడీ దొంగలువచారయినారు. ఇంతవరకు ఎవరూ అరెస్టుకాలేదు.

ఈదోపిడీ దొంగలు రాజస్థాన్, అజ్మీర్ రాష్ట్రాలలోఇంకెన్నో దొంగతనాలు చేశారని పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

బురద రాఘవాపురం పంచాయితీ ఎన్నికలు

ఇల్లెందు, మే 10

ఇల్లెందు తాలూకా బురద రాఘవాపురం గ్రామపంచాయితీ కమిటీ నూతన ఎన్నికలలో 6 సీట్లకు 4 గురు కాంగ్రెసు అభ్యర్థులు నామినేషన్ పత్రములు దాఖలుచేసిరి. వారు ఏ విధమైన పోటీలేకుండా ఎన్నికైరి. తతిమ్మా 2 నామినేషన్లకు కాంగ్రెసు అభ్యర్థులు సకాలంలో రానందున దాఖలుకాలేదు. ఈ రెండు నామినేషన్లు తిరిగివ్వాలైన తారీకులో కాంగ్రెసు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగలరు. ఇప్పుడు దాఖలుచేసినవారిలో శ్రీ కొండపల్లి వెంకట్రామారావు, శ్రీ జవ్వాజి గోవయ్య, శ్రీ వడ్లముడి నీలారాయయ్య, శ్రీ వడ్లముడి కాన నయ్యగారలు చేరియున్నారు.

సత్యాగ్రహంలో శ్రీ వి. డి. దేశ్‌పాండే

నాందేడు, మే 14

హైదరాబాద్ శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి-డి దేశ్‌పాండే బొంబాయి నగరాన్ని మహారాష్ట్రలో చేర్చాలని కోరుతూ మే 17వ తేదీన సత్యాగ్రహంచేసే 50 మందితోకలసి సత్యాగ్రహంలో పాల్గొంటారు.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730కి.లోపై)
గురువారం, మే 17

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 టి- పార్థసారథి: వేణువుపై రాగకృతులు, 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 డి. శాస్త్రి రావు: భయాల్ భైరవి విలంబిత్ (ఏక్‌తాల్) దృత్ (తీన్‌తాల్), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుర్ బహార్ ఇమ్రత్ (రికా), 12-50 మ-వా, 1-00 శ్రీ సంసార్, 1-45 వేణువు (రికా), 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి

సా॥ 5-30 ఎస్. కె. కర్లా: పూర్వి విలంబిత్ (ఏక్‌తాల్), దృత్ (తీన్‌తాల్), 6-00 నరభాదేవి: గీత్, భజన్, 6-15 పండరినాథ్: తబ్లా, అదాచౌతాల్, 6-30 ఎం. సామితి (రికా), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ (పిల్లలకు) రంగుల రాట్నం, న్యాయమూర్తి నంవర జాతక కథ, బాలానందం (రికా), ఇది మీకు తెలుసునా?, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ (స్త్రీలకు) ఊరిపాటి ముచ్చట్లు, సుందరి-నంద కథ, ఆరోగ్య సూచనలు: దంతముల జాగ్రత్త మూటాముంతీ, బజారుధరలు, వాతావరణము, 7-45 క.వా, 8-00 ప్రసంగము (హిందీ), 8-15 పండరినాథ్: తబ్లా గత్‌లోడా (తీన్‌తాల్) 8-30 పి.సారగీత్ (ఎ.ఎ) ఢిల్లీనుండి రికి, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సారనాథ్ (యువక కార్యక్రమము) 9-50 ఉపద్రష్ట కృష్ణమూర్తి, 10-30 పి.సారసమాప్తి.

మీటరులేని నీటి కనెక్షన్ల నీటివన్ను

వాటర్ వర్క్స్‌శాఖచే వసూలు

హైదరాబాద్, మే 15

హైదరాబాద్ నగరం వాటర్ వర్క్స్‌శాఖ పీడబ్ల్యూడికి చెందిన మీటరులేనట్టి నీటి కనెక్షనుల వినియోగదార్ల నీటివన్ను ఇంతవరకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏజెన్సీద్వారా వసూలు చేయబడుతూ ఉండేది. కాని 1956 ఏప్రిల్ 4వ తేదీనుండి మీటరు లేనట్టి వాటర్ కనెక్షనుల నీటి వన్నును హైదరాబాద్ నగరం వాటర్ వర్క్స్‌శాఖయే స్వయంగా వసూలు చేయగలదు. 1953-57వ సంవత్సరం మొదటి ఆరు మాసాల కొరకు బిల్లులు త్వరలోనే వాటర్ వర్క్స్ శాఖచే జారీచేయబడగలవు. కాబట్టి ఇక మీదట ఇట్టివన్నును హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కుగాక నగర్ వాటర్ వర్క్స్ శాఖకు చెల్లింపవలెనని ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయబడుతున్నది.

1953 ఏప్రిల్ 1వ తేదీకి పూర్వం మీటరు లేనట్టి కనెక్షనుల నీటివన్ను బకాయిలను మాత్రం హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వసూలుచేయగలదు. 1956 ఏప్రిల్ 1వ తేదీకి పూర్వంవున్న బకాయిలను వినియోగదారులు చెల్లించని పక్షంలో నీటి సరఫరా నిలిపివేయబడగలదు.

మిలిటరీ ఇంజనీర్స్ సర్వీస్

హాకింపేట వద్ద మట్టిపని మరియు మోటార్ల రస్తా కాంక్రీటు చేయుటకు యం. ఇ. యస్. లిస్టులో ఉన్న గుర్తింపబడిన కంట్రాక్టర్లతో సహా అందరి కంట్రాక్టర్ల నుండి చీఫ్ ఇంజినీర్, సదరన్ కమాండ్ పూనా చే టెండర్లు కోరబడుచున్నవి. పనికి అంచనా వేయబడిన మొత్తము రు. 6.9 లక్షలు. టెండరు దస్తావేజుల దరఖాస్తులు వారికి 23-5-1956 తేదీ నాటికి అందజేయవలెను. యం. ఇ. యస్. లిస్టులో లేని కంట్రాక్టర్లు వారి దరఖాస్తులలో వారి యొక్క అనుభవము, ఆర్థిక ఆదాయ విధానముల వివరములు తెలుపవలెను.

DA- 162 (4)

సికింద్రాబాద్ నగర మున్సిపల్ కార్యాలయం

నం. 276/ ఎన్నికలు తేదీ 16-5-56

ప్రకటన

విషయం: 1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 12 వ సెక్షన్ 19 వ సబ్ సెక్షన్ ప్రకారం ఓటర్ల నియోజకవర్గ జాబితాల పునః ప్రచురణ.

ఓటు వేయడానికి అర్హత పొందిన వ్యక్తులందరికి చెందిన నియోజకవర్గాల అంతిమ జాబితాలు సికింద్రాబాద్ నగర మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో పునః ప్రచురింపబడ్డాయి. అంతేకాక ఆయా నియోజకవర్గాల జాబితాయీ దిగువ చూపబడినచోట్ల ఉంచబడ్డాయి. ఆఫీసుపని వేళల్లో ప్రజలు వాటిని పరిశీలించుకోవచ్చును.

నియోజకవర్గం పేరు	ప్రాంతం వార్డు	నైపుణ్యం బ్లాకు	జాబితా ప్రదర్శించబడిన చోటు
1. బేగంపేట	1	9, 10, 11, 12	బేగంపేట పబ్లిక్ స్కూల్ బెన్లీ హైస్కూల్.
2. నరోజినీదేవి రోడ్.	1	1, 2, 7, 8-	
3. కలాసిగూడ.	1 3	3, 4, 5 1,	గవర్నమెంటు మిడిల్ స్కూల్ కలాసిగూడ.
4. అఫుజలుండ మరియు రంగారెడ్ బజార్.	3	2, 3	సెంట్ ఎంటోనీస్ స్కూల్ సుభాష్‌రోడ్.
5. పాన్‌బజార్, బట్టలబజార్, కండోజీ బజార్-	1 2 3 4	6 1 4 5, 6	పాఠశాల, లిక్కర్ పాడ ప్రభుత్వప్రాథమిక పాఠశాల సుభాష్ గాంధీరోడ్-
6. రాంగోపాల్ పేట్-	2	4, 5	ప్రభుత్వప్రాథమిక పాఠశాల నల్లగుట్ట-
7- పాల్‌దాస్ ప్రసూతిగృహం	2	2, 3 5-	బాలికాప్రాథమిక పాఠశాల మినిస్టర్ రోడ్-
8- పాతభోయిగూడ-	4	1, 2, 3, 4	హిందీ ఉన్నత పాఠశాల గాన్స్ మండి రోడ్-
9- సత్యనారాయణపురం	5	1, 2	ఎస్- ఎమ్- సి. శాస్త్రి శాస్త్రి రోడ్-
కొత్తనగర్	7	3	
10- జీరా,	5 6	3, 4 6	సుజాతి స్కూల్ శాస్త్రిరోడ్
11- బన్సిలాల్ పేట్	6	3, 4, 5, 7	సెంట్ ఫిలోమినా స్కూల్ కొత్త భోయిగూడ
12- వద్దారాజు నగర్-	6	1, 2	ప్రభుత్వప్రాథమిక పాఠశాల కొత్త భోయిగూడ-
13- హిస్సామ్ గంజ్ మోండ-	7	2	ఇస్లామియా స్కూల్ సికింద్రాబాద్-
14. మూసారాంబాగ్	7	1	ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నాలా బజార్
15. పుల్లారావులి మరియు శివ నేతనగర్	8	1, 3	మహబూబ్ కాలేజి హైస్కూలు సికింద్రాబాద్.
16- కుమ్మరిగూడ అండ్ సెంట్ మేరీస్ చర్చి	8 9	2 1	మునిసిపల్ దవాఖాన కుమ్మరిగూడ.
17. హిమ్మత్‌నగర్	9	2	బాలుర మాధ్యమిక పాఠశాల హిమ్మత్‌నగర్.
18 రోటయ్యబాగ్ మరియు నయ్యాద్ అబ్దుల్లాబాగ్	9	3 4	బాలికా మాధ్యమిక పాఠశాల హిమ్మత్‌నగర్.
19. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్.	10	6, 7, 8	కేసరగల్స్ హైస్కూలు, సికింద్రాబాద్.
20. శ్రీనివాసనగర్	10,	1, 2, 3, 4	కొత్తక్లబ్ మారేడ్‌పల్లి
21. లాలాపేట,	12,	1, 2, 3,	ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల
తుకారామ్‌గేట్	10,	5,	లాలాపేట్ పోస్టు
22. బతకమ్మ కుంట	12,	4, 5, 6, 7, 9	ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మెట్టుగూడ
23. మెట్టుగూడ	11,		
చిలకలగూడ	12,	1, 2, 4	బాలబాలికల పాఠశాల మెలారోగూడ
24. సికింద్రాబాద్	1,	2, 12, 10, 11	బాలికలపాఠశాల నామాలగుండు సికింద్రాబాద్

కమీషనర్

మునిసిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్

జి. రఘునాథ్ మల్ బ్యాంక్ లిమిటెడ్

హైద్రాబాదు రాష్ట్రములో కెల్ల పురాతన సంస్థ.

అన్ని విధముల బ్యాంకింగ్‌లో శ్రేష్ఠమైన సర్వీస్ సదుపాయము లిచ్చును.

ప్రయాణ సదుపాయముల శాఖ.

రైలు, ఓడ లేక విమానముల మీద ప్రయాణముచేయుటకు మీకు అన్ని ఏర్పాటులు చేయుటకు సంస్థలు.

అబిడ్‌రోడ్, హైద్రాబాదు-(ద)
(Saba)

Edited printed Published by N. Narotham Reddi M.A. at the Golkonda Publications Ltd Hyderaba

నేటి రాత్రి నేటి రాత్రి

AVM PRODUCTIONS

ఏ.వి.యమ్. వారి

'భాయి భాయి'

తా: అశోక్‌కుమార్, కిషోర్‌కుమార్,
ప్రభాత్ అజంతా
హైద్రాబాదు. సికింద్రాబాదు.
Trupix. కిలన్ టాకీస్ లిమిటెడ్ రిలీజ్.

ప్రేక్షకులు, గగుర్పాట్లు, వినోదకరము, ఆశ్చర్యపరచు ఫీటను చూచి హైద్రాబాదులో ప్రతివారు చెప్పుకొనుచున్నారు.

నేడు 2 ఆటలు

6-30 గం॥
9-30 గం॥కు.

కమల సర్కస్

ద్వితీయ మహత్తర ప్రదర్శనము.

ఎగ్జిబిషన్ గ్రౌండ్సు, హైద్రాబాద్.

ఒంటెలు- సింహములు- పెద్దపులులు- ఏనుగులు- గుర్రములు- కుక్కలు-
180 నిమిషములలో 180 గగుర్పాటుపుట్టించు ఫీ
రేట్లు:- రు. 4-8-0; రు. 3-6-0; రు. 2-4-0; రు. 1-2-0; రు. 0-9-0.
అడ్వాన్సుబుకింగ్:- ఉదయం 9-0 గం॥ నుండి 12-0 గం॥ వరకు.
ఆటల రోజులలోను మరియు ఉన్నత తరగతులకు మాత్రమే.
స్త్రీలకు పర్దా ఏర్పాట్లు గలవు.
సర్కస్ గ్రౌండు వద్ద సైకిలు స్టాండు ఏర్పాటు చేయబడినది. 0-1-0 మాత్రమే.
గమనిక:- సికింద్రాబాద్ నందు గ్రౌండు దొరకనికారణమున సర్కస్ ప్రదర్శింపబడదు.
Kamal (ఫోన్ నెం. 4850.)